ఉత్తరాంధ్ర
నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
25-1-2024
పేజీలు 9
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



### సత్ సంకల్పంతోనే అభివృద్ధి
## లక్ష్యాలను చేరుకుందాం




**విశాఖపట్నం జనవరి 24, మేజర్‌న్యూస్:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయం, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ, అధికారీ, ప్రజాప్రతినిధి, స్వచ్ఛంద సేవకులు వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగస్వామ్యం కావాలని అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని కేంద్ర విదేశాంగ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు వి.మురళీధరన్ పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రయోజనాలు అందిస్తోందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విశాఖ వేదికగా బుధవారం ఆయన జివిఎంసి పరిధిలో జోన్-5 నందు 59వ వార్డులో ఆళ్వార్ దాస్ పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. 2022 ఆగష్టు 15వ తేదీన భారత స్వాతంత్ర్యం 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన తప్పక నిలుస్తుందని.. ఈ కలను నిజం చేసేందుకు అందరం కలిసికట్టుగా సహకరించాల్సి ఉందని, అన్ని వర్గాల వారు భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా ఆయన ఉద్ఘాటించారు. 2014 తరువాత రోడ్లు, రైల్వే వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగినదని, భారత దేశం ఒకప్పుడు ఆహారాన్ని దిగుమతి చేసే స్తాయి నుండి ఇప్పుడు ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్తాయికి అభివృద్ధి చెందిందని, ప్రపంచంలోనే కరోనా వ్యాప్తిని అదుపు చేయుటకు కోవిడ్ మిగతా 2లో

## పోలింగ్ బూత్‌లను సిద్ధం చేయాలి

**మోసాలకు పాల్పడిన కేసుల్లో నిందితుల నుంచి రికవరీ చేయాలి**
**: విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక**




**విజయనగరం బ్యూరో జనవరి 24, మేజర్ న్యూస్:** జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షాసమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎం. దీపిక, ఐపిఎస్., బుధవారం జి ల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ మిగతా 2లో

### కుమ్మక్కు
## రాజకీయాలు చేస్తున్న వైసీపీ

**పాలక, ప్రతిపక్షంతో బీజేపీ ములాఖత్ -సమస్య ఉంటే ప్రభుత్వానికి చెబుతారు.. ఇక్కడ ప్రభుత్వమే దొంగైతే ఎవరికి చెప్పాలి? - స్టీల్ ప్లాంట్ ఆంధ్రాకే తలమానికం -స్టీల్‌ప్లాంట్ దీక్షకు సంఘీభావం -కాంగ్రెస్ గెలిస్తే హోదా వస్తుంది.. ప్రైవేటీకరణ ఆగుతుంది -విశాఖలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వెల్లడి**



**విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పాలకపక్షం, ప్రతిపక్షం బీజేపీతో ములాఖత్ అయ్యాయని ఆరోపించారు. బుధవారం ఓ హొటల్‌లో జరిగిన నగర పార్టీ కార్యకర్తల సమావేశంలోనూ, ఆ తర్వాత స్టీల్‌ప్లాంట్ నిరసన దీక్షా శిబిరం వద్ద ఆమె మాట్లాడారు. "భాజపాతో వైకాపా కంటికి కనిపించని పొత్తు పెట్టుకుంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక దానిపై పోరాటమే లేదు. విశాఖకు ఏం చేశారు? రైల్వే జోన్ కూడా ఇవ్వలేదు. గంగవరం పోర్టులో రాష్ట్ర వాటాను అప్పనంగా ఇచ్చేశారు. విశాఖ ఉక్కు కార్మాగారానికి తూట్లు పొడుస్తున్నారు. స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వీర్యం చేశాయి. ఇప్పుడున్న ప్రభుత్వం పోవాలి.. కాంగ్రెస్ రావాలి" అని మిగతా 2లో

## రాజన్న రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**రాహుల్ ప్రధానిగా మొదటి సంతకం ఏపీ కి ప్రత్యేక హోదా**
**- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**అనకాపల్లి, జనవరి 24, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో రాజన్న రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ తోనే దేశానికి మేలు జరుగుతుందని, రాహుల్ ప్రధాని అయితే తొలి సంతకం ప్రత్యేక హోదా పైనేనని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. బుధవారం అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాల్లో విశాఖ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైఎస్ షర్మిల ఆమెతోపాటు మాజీ పిసిసి అధ్య క్షులు గిడుగు రుద్రరాజు, జెడి శీలం, రఘువీరా రెడ్డి, హాజరయ్యారు. ఈ సమావే శానికి జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చిషర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో టిడిపి, వైసిపిలు బిజెపితో కుమ్మక్కైపోయాయని, ఈ రెండు పార్టీలు బిజెపికి బానిసలుగా మారిపోయాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజన్న మిగతా 2లో

## బీజేపీ, వైసీపీకి మధ్య ప్రభుత్వ సంబంధాలే

- పార్టీ సంబంధాలు లేనేలేవు
- షర్మిలకు రాష్ట్ర అభివృద్ధి చెపించేందుకు సిద్ధంగా ఉన్నాం
- నన్ను ఎలా ఉపయోగించుకోవాలో సీఎం
- జగన్మోహన్ రెడ్డికి తెలుసు నా బాధ్యత ఆయనే చూసుకుంటారు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టీకరణ



విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి, వైసిపికి మధ్య ప్రభుత్వ సంబంధాలు మాత్రమే ఉన్నాయని, రాజకీయ సంబంధాలు లేనే లేవని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది. రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉంది. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు మాత్రమే మా మధ్య చర్చకి వస్తాయని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి కొన్ని కారణాలవల్ల మోడీ ముందు తలవంచుతున్నారన్న ఆరోపణలపై మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ, కొన్ని నెలల కిందట ప్రధాని మోదీ విశాఖలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ సభలో మాట్లాడుతూ తనకు రాష్ట్ర ప్రయోజనాలే తప్ప వేరే అవసరాలు లేవని ప్రధాన ముందే తేల్చి చెప్పిన విషయాన్ని మంత్రి అమర్నాథ్ మరోసారి గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించవద్దని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, రైల్వే జోన్ మంజూరు చేయాలని ఆ సభలోనే కోరిన విషయాన్ని గుర్తు చేశారు. దావోస్ లో జరిగిన పారిశ్రామిక సదస్సుకు హాజరు కాలేదు అంటూ మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నించగా, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దావోస్ వెళ్లి ఏం సాధించారని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి నేతృతంలో తాము కూడా ఒకసారి దావోస్ వెళ్లి వచ్చామని అక్కడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రంలోనే ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించి, పారిశ్రామిక ప్రముఖులను మన రాష్ట్రానికి ఆహ్వానిస్తే బాగుంటుందని ఆలోచన చేసిన ముఖ్యమంత్రి, అందులో భాగంగానే గత ఏడాది విశాఖలో ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వహించి, భారీ ఎత్తున పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలు చేసుకున్నారని చెప్పారు. టిడిపి నాయకులు ఎక్కడికి వెళ్ళమంటే అక్కడికి మేము వెళ్లాల్సిన అవసరం లేదని, వాళ్ళ సలహాలు మాకు అవసరం లేదని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు సిద్ధమా? అని పిసిసి అధ్యక్షురాలు షర్మిల చేసిన సవాలను స్వీకరిస్తున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏమిటో జగన్మోహన్రెడ్డి మాత్రమే చూపించారని అమర్‌నాథ్ మిగతా 2లో

### వైఎస్సార్‌సీపీ జిల్లా స్థాయి
## సన్నాహక సమావేశం

**-జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్**



శ్రీకాకుళం, జనవరి 24, మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 27న విశాఖపట్నం జిల్లా భీమిలి నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్న సందర్భంగా రేపు అనగా గురువారం జిల్లా స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నామని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు సూర్యమహల్ జంక్షన్ లో గల జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం ప్రారంభమౌతుందని, ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటున్న ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆయా నియోజకవర్గాల ఇంచార్జులు, ముఖ్య శ్రేణులు తప్పనిసరిగా హాజరుకావాలని ధర్మాన కృష్ణదాస్ కోరారు.

## చెట్లను అడ్డంగా నరికేశారు!

**అడిగితే దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు...!**



**విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్ :** తన భవనం ముందు అడ్డంగా ఉందని ఆ చెట్టులను అడ్డంగా నరికేశారు. ఆ భారీ భవనానికి అటూఇటూ ఉన్న రెండు పచ్చని చెట్లను నరికి ప్రాణ వాయువు అందించే ఆసరా తీసేశారు. జీవీఎంసీ 22వ వార్డు నక్కవానిపాలెం పాత ఈనాడు కార్యాలయం వెనుక రోడ్డులో ఇలా చెట్లను నరికేసే కార్యక్రమం బుధవారం అంతా చూస్తుండగానే ధైర్యంగా చేసేశారు. ఆ చుట్టుపక్కల వారు చూసి చెట్ల ఉసురు తీసిన యజమానిని నిలదీస్తే మీ దిక్కున్న చోట చెప్పుకోండని...నా భవనానికి అడ్డుగా ఉంటే ఏం చేస్తాం అంటూ దురుసుగా సమాధానం చెప్పడం స్థానికంగా మిగతా 2లో

## కుట్ర కోణంతోనే రాజీనామా ఆమోదం

**మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్ :సీఎం జగన్ ప్రధాని మోడీకి మసాజ్ చేస్తున్నారని తన కేసుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌పై ఘాటైన విమర్శలు చేశారు. తాను పవిత్రమైన ఆశయం కోసం 2021 ఫిబ్రవరి 12 న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి స్వయంగా స్పీకర్ ను కలసి రాజీనామా లేఖను సమర్పించడంతో పాటు ఆయనతో వ్యక్తిగతంగా కలిసి రాజీనామా ఆమోదించాలని కోరానన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసానని, రాజీనామా తరువాత స్పీకర్ ను ఎన్నిసార్లు కలిసిన రాజీనామాను ఆమోదించలేదన్నారు. నా రాజీనామా లేఖ ను కోల్డ్ స్టోరేజ్ లో ఉంచారని, ఇప్పుడు కుట్ర కోణంతో నన్ను అడగకుండా రాజీనామాను ఆమోదించారని చెప్పారు. స్టీల్‌ప్లాంట్‌కు వ్యతిరేకంగా తాము చేసిన పోరాటానికి అప్పటి ఉత్తరాంధ్ర వైసీపీ ఇంచార్జ్ విజయసాయిరెడ్డి వైసీపీ నాయకులు మద్దతు తెలిపి పోరాటం చేసి ఉంటే కేంద్రం దిగి వచ్చి స్టీల్ ప్లాంట్ పై ఆలోచన చేసేదేమోనన్నారు. తాము చేస్తున్న స్టీల్ ప్లాంట్ ఉద్యమంపై సీఎం జగన్ కన్నెత్తి చూడలేదని, సీఎం జగన్ విశాఖ అనేక సార్లు పర్యటనకు వచ్చిన దీక్ష శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలపలేదన్నారు. సీఎం జగన్ కేంద్రం వద్ద మెడలు వంచుతున్నారని...మోదీ కి మిగతా 2లో

## కారు చీకట్లో కాసుల వేట..

**సెల్ లైట్ల వెలుతురులో విస్తరణ పనులు**
**ఇసుకకు బదులు బూడిద వినియోగం**
**ఆర్డీవో హెచ్చరించినా మారని కంట్రాక్టర్లు తీరు**
**ఎమ్మెల్యే అండతోనే లెక్కచేయని వైనం**



**నర్సీపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్ :** ఇంతవరకు సెల్ లైట్ల కాంతుల్లో ఆపరేషన్లు చేయడమే చూశాం.. తాజాగా మరో అడుగు ముందుకేసి నిర్మాణ పనులను సైతం సెల్ లైట్ల వెలుతురులో హడావిడిగా పూర్తి చేస్తున్నారు.. ఇదెక్కడో కాదు.. మన నర్సీపట్నంలోనే.. ఆశ్చర్యపోకండి.. అంత అర్జెంటుగా చీకట్లో పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఏమొచ్చిందో మిగతా 2లో

### ఎంవీఆర్ నివాసం వద్ద
## లలితా త్రిపుర సుందరి పూజలు

**భక్తి శ్రద్ధలతో పాల్గొన్న ఎంవీఆర్ కుటుంబ సభ్యులు**



**అనకాపల్లి, జనవరి 24, మేజర్ న్యూస్:** శ్రీశ్రీశ్రీ లలితా త్రిపుర సుందరి అమ్మవారి పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్ ) తన నివాసం వద్ద బుధవారం నిర్వహించారు. స్థానిక నర్సింగరావుపేట, ఎం.వి.ఆర్ నివాస వద్ద ముందుగా వినాయకుని పూజ మొదలుపెట్టి మహాలక్ష్మి మహాకాళి, మహా సరస్వతి, లలిత త్రిపుర సుందరి తదితర సర్వదేవతా ప్రీతథ్యం లక్ష కుంకుమ పూజా మిగతా 2లో

## ప్రధాన పార్టీలు టిక్కెట్ల కేటాయింపులో అనిచ్చితి

**జిల్లాలో ఇంకా ఖరారు కానీ ఎమ్మెల్యే ఎం. పి. అభ్యర్డులు-ఆందోళన లో టిక్కెట్లు ఆశించే ఆశావాహులు**

గొర్లె సూరి బాబు
(విజయనగరం బ్యూరో-మేజర్‌న్యూస్)



రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు టిక్కెట్ల వేటలో ఉన్నారు.ఎం. ఎల్ ఏ, ఎం. పి. టిక్కెట్లు ఇప్పటికి కేటాయించక పోవడంతో ఆందోళనలో నాయకులు ఉన్నారు.గత సార్వత్రిక ఎన్నికలకు ఆరు నెలల ముందుగా అభ్యర్థులను ఖరారు చేయడంతో ప్రచారాలు ముమ్మరం చేశారు.ప్రస్తుతం వచ్చే నెల మొదటి, రెండో వారం లో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్నా ఉత్తరాంధ్ర జిల్లాలో ఇంకా ఎమ్మెల్యే, ఎం.పి.అభ్యర్థులను ప్రకటించక పోవడం తో టిక్కెట్ ఆశించే నాయకులు ఆందోళన ఉన్నారు.ప్రధానంగా విజయనగరం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు.వైసీపీ రాష్ట్ర వ్యాప్త మార్పులో భాగంగా ఇప్పటికే కొన్ని నియోజక వర్గాల్లో మార్పులు చేసినప్పటికీ విజయనగరం జిల్లాలో ఒక్క రాజాం తప్ప మిగతా నియోజకవర్గాల్లో ఇంత వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు రాజాం ఎమ్మెల్యే గా ఉన్న కంబాల జోగులను పాయకరావుపేట అసెంబ్లీ ఇంచార్జి గా నియమించారు.రాజాంకు తలే రాజేష్ ను నియోజకవర్గ ఇంచార్జి గా నియమించారు. మిగతా నియోజకవర్గాలు విజయనగరం, ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి, బొబ్బిలి,నెల్లిమర్ల లలో స్థానిక ఎమ్మెల్యే లు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీరే ఎమ్మెల్యేలు గా పోటీ చేస్తారా లేక కొత్త అభ్యర్థులను ప్రకటిస్తారా అన్నది తెలియాల్సి ఉంది.ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేల స్థానంలో కొందరిని మార్చుతారనే ప్రచారం కూడా ఉంది.ఎమ్మెల్యే అభ్యర్థులను ముందుగా ప్రకటిస్తే ప్రచారం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని నాయకులు అంటున్నారు.విజయనగరం ఎం.పి.గా బెల్లాన చంద్ర శేఖర్ ఉన్నారు.ఎం.పి.గా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పోటీ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రచారం సాగుతోంది. తెలుగుదేశం పార్టీ పరిస్థితి మరింత ఘోరంగా ఉంది.విజయనగరం మిగతా 2లో

## పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి పిఓ




పార్వతీపురం, జనవరి 24, మేజర్ న్యూస్: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సి. విష్ణు చరణ్ అన్నారు. బుధవారం స్థానిక గిరిమిత్ర భవనంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐటీడిఎ పిఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడటం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం 5వ స్థానంలో ఉందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే పారిశ్రామికవేత్తలు పెరగాలన్నారు. పరిశ్రమ పెట్టాలంటే మూలధనం అవసరమని ,పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి భారత ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు.ఉద్యోగ ఉపాధి అవకాశం కలగాలంటే ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిఓ సూచించారు. ఈరోజు వేల, లక్షల కోట్లు సంపాదించిన పారిశ్రామికవేత్తలు కూడా వ్యాపార ప్రారంభంలో అతి స్వల్ప పెట్టుబడితో కష్టపడి పని చేసి అభివృద్ధి చెందిన మిగతా 2లో

# సత్ సంకల్పంతోనే అభివృద్ధి లక్ష్యాలను చేరుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

టీకాను భారత దేశం తయారు చేసి 147 కోట్ల జనాభాకు ఉచితంగా అందించడమే కాకుండా 100 దేశాలకు సరఫరా చేయడం దేశానికి ఎంతో గర్వకారణం అన్నారు. ప్రస్తుత కాలంలో ఆధునిక పరికరాలకు అనుగుణంగా ఆప్టికల్ కేబుల్ ఫైబర్ నెట్ వర్క్ ఆరు లక్షల కిలోమీటర్లకు విస్తరించడం జరిగినదన్నారు. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం పోషణ్ అభియాన్, దీనదయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఉజ్వల్ యోజన, పీఎం గరీబ్ కల్యాణ్ యోజన, పీఎం భారతీయ జన్ ఔషధి పరియోజన తదితర పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ, ఆర్థిక ఫలాలు అందాయని తన ప్రసంగంలో మంత్రి గుర్తు చేసారు. ప్రపంచంలో 5వ ఆర్థిక వ్యవస్థగా వున్న మన భారత దేశం రాబోయే కాలంలో 3వ ఆర్థిక వ్యవస్థ గా అభివృద్ధి చెందుతుందన్నారు. కనీస అవసరాల కల్పన దిశగా ప్రతి ఒక్కరికి గృహాలను అందించి మౌలిక వసతులను కల్పించామన్నారు. రెండు కోట్ల మంది మహిళలకు లక్షాధికారులను చేయడమే సంకల్ప యాత్ర ధ్యేయమన్నారు. మహిళలు, యువకుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. ప్రైవేటు రంగంలో పనిచేస్తున్నవారికి విరామం తరువాత శాశ్వత పించను అందించడం జరుగుతుందన్నారు. ఈ సంకల్ప యాత్రలో ఇప్పటికే విశాఖ నగరంలో వెయ్యి మందికి ప్రధానమంత్రి అవాజ్ యోజన, 13000 మందికి ఆయుష్మాన్ భారత్, 2200 మందికి స్వనిది పథకాలు లబ్దిదారులు లబ్ది పొందినందుకు మరియు 16000 హెల్త్ కెంపులు నిర్వహించినందుకు జివిఎంసి కమీషనర్ ను మంత్రి అభినందించారు. సంకల్ప యాత్ర ప్రారంభం నుండి ఇప్పటి వరకు 15 కోట్ల మంది అర్హులైన లబ్దిదారులు పదకాల కోసం వారి పేర్లను నమోదుచేసుకోవడం జరిగినదని అన్నారు. 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందుటకు అందరి సహకారం అవసరమని అన్నారు. స్వతంత్ర పోరాటంలో అసువులు బాసిన ఎందరో పోరాటయోధుల ఆశయాలకు అనుగుణంగా భారత దేశాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.అనంతరం రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ వికసించిన భారత్ దేశం కోసం అభివృద్ధి దిశగా సంకల్పం తీసుకోవాలని, ఇప్పటికే 11 కోట్ల మందికి ఉజ్వల పథకం క్రింద 7 వేల రూపాయల విలువ చేసే ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించామన్నారు. బ్యాంకుల ద్వారా జీవన్ జ్యోతి భీమా యోజన పథకం కింద ఏడాదికి 20 రూపాయలు చొప్పున చెల్లించిన వారికి రెండు లక్షల రూపాయలు భీమ సౌకర్యం 16 వేల కోట్ల మందికి అందజేయడం జరిగిందన్నారు. 10 వేల మంది చిరు వ్యాపారులకు స్వా నిధి పథకం కింద ఋణ సౌకర్యం, 80 కోట్ల జనాభాకు 5 సంవత్సరాల వరకు ఉచిత బియ్యం అందించడం జరుగుతుందన్నారు. అనంతం జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందినా దేశంగా సంకల్పమే వికసిత భారత్ యాత్రను ప్రధాన మంత్రి ప్రారంభించారన్నారు. విశాఖ నగరం లో 40 రోజుల నుండి 66 సంకల్ప యాత్ర కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. సంకల్ప యాత్రలో కల్పిస్తున్న వివిధ పథకాలు సంబంధించి ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాల్లో పేర్లను నమోదు చేసుకొని సంక్షేమ పథకాలను పొందాలని అన్నారు. ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణకు విశాఖ నగరాన్ని పర్యావరణ హిత నగరంగా అభివృద్ధి చేసేందుకు ఎకో వైజాగ్ కార్యక్రమాన్ని సహకారం చేసుకోవాలన్నారు. ఇప్పటికే జాతీయ స్తాయిలో విశాఖ నగరం 4వ పరిశుభ్ర నగరంగా ఖ్యాతిని పొందిందన్నారు. ప్రధమ స్తానం లక్ష్యంగా ప్రజలందరూ సహకరించాలన్నారు.అనంతరం సభా వేదికపై పలువురు లబ్దిదారులు కేంద్ర ప్రభుతం అందించే పథకాల గురించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివిధ పథకాలకు చెందినా లబ్దిదారులయిన గ్యాస్ కనెక్షన్లు, హెల్త్ కార్డు అందించి, క్రీడాకారులకు సన్మానించారు. అనంతరం అందరి చేత సభలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమలో బిజెపి నాయకులు కాశి విశ్వనాధ రాజు, పూర్వ ఎంఎల్ సి పి.వి.ఎన్.మాధవ్, జివిఎంసి అదనపు కమీషనర్ ఎస్ ఎస్ వర్మ, జోనల్ కమీషనర్ కృష్ణ, పిడి (యుసిడి) కె.వి.పాపు నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్ తారా ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# కారు చీకట్లో కాసుల వేట..

(మొదటి పేజీ తరువాయి)

అనుకుంటున్నారా..? ఏం కాదులెండి రాత్రయితే ఏ మెటీరియల్ వాడినా, ఎలా పనులు చేసినా ఎవరికి కనిపించదు.. అడిగే వారుండరు.. అదే అసలు మర్మం.. ఈ పనులపై సాక్షాత్తూ ఆర్డీవో హెచ్చరించినా, తీరులో మార్పు లేదంటే వారికి అండగా అధికార పార్టీ నాయకులు ఉన్నట్టే కనిపిస్తోంది.. నర్సీపట్నం రోడ్డు విస్తరణ పనుల్లో నాసిరకం మెటీరియల్ వాడి, అవకతవకలకు పాల్పడుతున్న వైనంపై ప్రత్యేక కథనం.. ఇక **వివరాల్లోకి వెళితే....**

నర్సీపట్నం మున్సిపాలిటీ రోడ్డు విస్తరణ పనుల్లో భారీ స్థాయి అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనువుగా రోడ్డు విస్తరణ చేపడుతున్నా, నాసికరం పనుల వల్ల భవిష్యత్తులో స్థానికులకు కొత్త సమస్యలు తలెత్తే ప్రమాదముంది. కేవలం ప్రభుత్వ స్థలాలు అనువుగా ఉన్న చోట చేపట్టిన ఈ పనులు నాసికరంగా పూర్తి చేసేందుకు హడావిడిగా రాత్రి వేళల్లో నిర్మాణం చేస్తున్నారు. నర్సీపట్నంలో రోడ్డు విస్తరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనికి గాను రూ. 10.60కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో రోడ్డు విస్తరణ, డివైడర్, లైటింగ్, పచ్చదనం, డ్రైనేజీ, ఆర్డీవో కార్యాలయం, బాలికల వసతి గృహం గోడలు తొలగించి, కొత్తగా నిర్మాణం చేయడం కోసం ఈ నిధులు వినియోగించాల్సి ఉంది. అయితే ఈ పనులు పూర్తి చేసేందుకు నిధులు చాలవని భావించిన అధికారులు మున్సిపాలిటీలోని సాధారణ నిధుల నుంచి సుమారుగా రూ. 70 లక్షల వరకు కేటాయించారు. ఈ పనులు ప్రారంభం అయినప్పట్నుంచి నాసిరకంగానే జరుగుతున్నాయి. నిర్మాణాల్లో ఇసుకను వాడకుండా నేరుగా రాతి బూడిదను కలిపి పనులు చేపడుతున్నారు. ఇలా జరుగుతున్న పరిశీలించిన ఆరీవో జయరాం సైతం ఇటీవల కాంట్రాక్టరును హెచ్చరించారు. ఇలాంటి పనులపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తానని చెప్పుకొచ్చారు. దీంతో పాటు మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు విజిలెన్స్ కు పిర్యాదు చేశారు. ఇన్ని విధాలుగా పలువురు పరిశీలన చేస్తున్నా కాంట్రాక్టరు తీరులో మార్పు రాలేదంటే ఆయన ధైర్యం ఎమ్మెల్యే అని అంతా చెప్పుకుంటున్నారు. రాత్రి వేళల్లో సెల్ లైట్ల కాంతులతో కేవలం బూడిదతో డివైడర్ పనులు పూర్తి చేస్తున్నారు. ఇసుక కన్నా సగం ధరకే బూడిద రావడం వల్ల కాంట్రాక్టరు దీనితోనే పనులు చేపడుతున్నట్టు తెలిసింది. ఈ విధంగా పనులు పూర్తయ్యే సరికి లక్షల్లో ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్న విషయం మున్సిపల్ ఇంజనీరింగు అధికారులకు తెలిసినా, ఎమ్మెల్యే గణేష్ ఒత్తిడితో చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు. ఎమ్మెల్యే గణేష్, కాంట్రాక్టరుకు అండగా ఉండటం వల్లే ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పనులపై మున్సిపల్ ఇంజనీరింగు అధికారి రవిని వివరణ కోరగా ఇసుకతోనే పనులు పూర్తి చేయాలన్నారు. రాత్రి వేళల్లో పనులు జరిగినట్టు తన దృష్టికి రాలేదన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటానని చెప్పారు.

## ఎంవీఅర్ నివాసం వద్ద లలితా త్రిపుర సుందరి పూజలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని ముత్యాల వెంకటేశ్వరరావు- సూర్య కుమారి, కుమారుడు రాజేష్ -రమ్య దంపతులు దంపతులు చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ముత్యాల సతీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, అధిక సంఖ్య మహిళలు పాల్గొన్నారు. ఎంవీఆర్ యువసేన సభ్యులు, సంజుటీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి పిఓ

(మొదటి పేజీ తరువాయి)

వారేనన్నారు. దేశాభివృద్ధిలో పాటు వ్యవసాయంతో పాటు సూక్ష్మ,మధ్య తరహా పారిశ్రామికవేత్తలు కూడా ముఖ్యమేనని పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకుని ప్రతీ ఒక్కరు పారిశ్రామికవేత్తలు కావాలని పిలుపునిచ్చారు. అర్హత కలిగిన వారికి భారత ప్రభుత్వం మొదటి విడతగా 5 శాతం వడ్డీతో లక్ష రూపాయలు బ్యాంక్ ద్వారా రుణాన్ని అందజేస్తుందని తెలిపారు.తీసుకున్న రుణాన్ని 18 వాయిదాలలో తిరిగి బ్యాంక్ లకు చెల్లించాలని, రెండవ విడతగా 2 లక్షల రుణాన్ని అందిస్తుందని వివరించారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కరుణాకర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పనిచేస్తుందన్నారు. 18 రకాల చేతి పనివారు ఉన్నారని వారికి ప్రభుత్వం 15 వేల రూపాయల విలువైన పనిముట్లను ఉచితంగా అందిస్తుందని తెలిపారు.జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ మాట్లాడుతూ అర్హులందరికీ భారత ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆర్థిక సాయం కూడా అందించి, పారిశ్రామికవేత్తలుగా ఎదగాడానికి తోడ్పాడుతుందన్నారు. జిల్లాలో అర్హత ఉండి ఆర్థికంగా వెనకబడిన వారు సత్వరం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మన్యం జిల్లాను మాన్యం జిల్లాగా తీర్చిదిద్దాల్సిన భాద్యత జిల్లాలోని ఔత్సాహికవేత్తలకు ఉందన్నారు.గ్రామీణాభివృద్ధి సంస్థ సహాయ పథక సంచాలకులు సత్యం నాయుడు మాట్లాడుతూ చేతి వృత్తుల వారిని ప్రోత్సహించేలా ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు.నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి సాయి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సీతంపేట, గుమ్మ లక్ష్మి పురం, సాలూరు, పార్వతీపురంలలో నాలుగు నైపుణ్యాభివృద్ధి శిక్షణా సంస్థలు ఉన్నాయని తెలిపారు.అక్కడ శిక్షణ తీసుకునే వారికీ ఉచితం వసతి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి ఎంపికైన వారికి 5 నుండి 7రోజులు శిక్షణా తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ప్రోత్సాహకంగా రోజుకి రూ:500 భారత ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోసిఎస్ సి ప్రసిడెంట్ పి. నాగ కుమార్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌లను సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ - వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదు అయిన చీటింగు కేసుల్లోదర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలని, నిందితులను అరెస్టు చేసి, వారి నుండి ఆస్తులను కూడా రికవరీ చేయాలని,సంబంధిత కోర్టుల్లో అభియోగ పత్రాలు దాఖలు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాబోయే ఎన్నికలదృష్ట్యా వివిధ పోలీసు స్టేషను పరిధిలోగల క్రిటికల్ పోలింగు కేంద్రాలను, గ్రామాలను సందర్శించాలని, ఎన్నికలసమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. పెండింగులో ఉన్ననాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల సమయంలో సమస్యలుసృష్టించేందుకు అవకాశం ఉన్న రౌడీ షీటర్లను, వ్యక్తులను గ్రామ స్థాయిలో గుర్తించి, వారిని బైండోవరు చేసి,బాండులను తీసుకోవాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించాలని, శాంతిభద్రతలకుఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అక్రమంగా మద్యం విక్రయించే వారిపైన, రవాణకు పాల్పడేవారిపైన కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అధికారులు సందర్శించి,ఆకస్మిక తనిఖీలు చేయాలని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రచారంకొరకు అనుమతులు కోరుతూ వివిధ పార్టీల నాయకులు చేసే దరఖాస్తు వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేకంగాఒక రిజిష్టరును ప్రారంభించాలన్నారు. అనంతరం, దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను జిల్లాఎస్పీ ఎం. దీపికసమీక్షించి, దర్యాప్తు పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలు గురించి దర్యాప్తు అధికారులకు దిశా నిర్దేశం చేసారు.అక్రమ మద్యం, గంజాయి, నాన్ బెయిలబుల్ వారంట్ల ఎగ్జిక్యూషను, ట్రాఫిక్ రెగ్యులేషన్, డ్రంకన్ డ్రైవ్ కేసులునమోదు చేయుటలోను, చోరీ కేసులను ఛేధించుటలోను, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయుటలో ప్రతిభకనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలనుఅందజేసారు. ప్రశంసా పత్రాలు పొందిన వారిలోగజపతినగరం ఎస్.హెచ్.ఓ.గా బాధ్యతలు నిర్వహిస్తున్న ట్రెయినీడిఎస్పీ ఎస్.మహీంద్ర, నెల్లిమర్ల ఎస్ఐ రామ గణేష్, కొత్తవలస ఎఎస్ఐ యువరాజ్, స్పెషల్ బ్రాంచ్ హెచ్.సి.జి.రామరాజు, వంగర హెచ్సి డి. రాములు, రూరల్ హెచ్సి ఎం. అప్పారావు మరియు ఇతర పోలీసు కానిస్టేబుళ్ళు,హెూంగార్డు ఉన్నారు.ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, సెబ్ డి.ఎస్.ఎన్.ఓ. ఎస్.వెంకటరావు, ట్రెయినీఐపిఎస్ మండ జావలి అల్ఫాన్స్, విజయనగరం ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీధర్, చీపురుపల్లి డిఎస్పీఎ.ఎస్.చక్రవర్తి, డిటిసి డిఎస్పీ వీరకుమార్, న్యాయ సలహాదారులు వై. పరశురాం, డిసిఆర్బి సిఐ జె.మురళి, ఎస్బీసిఐలు కే.కే.వి.విజయనాథ్, ఈ. నర్సింహమూర్తి, 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు, దిశ సిఐ బి. నాగేశ్వరరావు, ఎస్.కోసిఐ మురళి, కొత్తవలస సిఐ వి.చంద్రశేఖర్, రాజాం సిఐ మోహనరావు, గజపతినగరం సిఐ ఎన్.వి.ప్రభాకర్, సిసిఎస్సత్యన్నారాయణ, బొబ్బిలి రూరల్ సిఐ ఎస్. తిరుమల రావు, బొబ్బిలి సిఐ ఎం. నాగేశ్వరరావు, కంట్రోల్ రూం సిఐరాజశేఖర్, చీపురుపల్లి సిఐ హెచ్.ఉపేంద్ర, రాజాం రూరల్ సిఐ ఎస్. శ్రీనివాస్, ఆర్ఐ టి. శ్రీనివాసరావు, వివిధ పోలీసుస్టేషనుల్లో పని చేస్తున్న ఎస్ఐలు, తర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# అనారోగ్యతో మృతి చెందిన హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

అనకాపల్లి, జనవరి 24, మేజర్ న్యూస్:జిల్లాలో గల ఏ.కోడూరు పోలీస్ స్టేషన్ లో హెూంగార్డు గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంతో మృతి చెందిన బి.సురేష్ హెచ్.జి. నెం.431, భార్య షర్మిల దీపిక కు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3,93,340/- నగదు చెక్ మరియు రూ.41,560/- ఇతర నగదు చెక్ లను బుధవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ బి.విజయ భాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి శ్రీమతి బి.శారద, జూనియర్ అసిస్టెంట్ ఎం.వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రధాన పార్టీలు టిక్కెట్ల కేటాయింపులో అనిశ్చితి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఇంతవరకు ఒక్క అభ్యర్థిని ప్రకటించలేదు.విజయనగరం నియోజకవర్గానికి తప్పించి అన్నీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిలుగా పోటీ చేసే వారి సంఖ్య ఎక్కువగా ఉంది

విజయనగరం లో పూసపాటి అశోక్ గజపతి రాజు, లేదా ఆయన కుమార్తె పూసపాటి అదితి గజపతి రాజు తెలుగు దేశం పార్టీ తరపున పోటీ చేసే అవకాశాలు ఉన్నా యి. మిగతా అన్నీ నియోజకవర్గాల్లో కూడా ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు గా పోటీ చేసేందుకు పోటీ పడు తున్నారు.తెలుగుదేశం, జనసేన పొత్తు లో భాగంగా ఒక్క ఎమ్మెల్యే సీటు కేటాయించే అవకా శం ఉంది.అది నెల్లిమర్ల నియోజకవర్గం గా ప్రచారం జరుగుతోంది.విజయనగరం ఎం.పి.అభ్యర్థి ని ఇంత వరకు తెలుగుదేశం పార్టీ ప్రకటించలేదు.మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విజ యనగరం ఎం.పి గా రావచ్చనే ప్రచారం జరుగుతోంది.

ఇంతవరకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎం.పి. అభ్య ర్థులను ప్రకటించక పోవడంతో నాయకులు ఆందో ళనలో ఉన్నారు.ఎవరికి టిక్కెట్ వస్తుందో ఎవరికి రాదో..వచ్చిన ప్రచారానికి సమయం సరిపో తుందా అన్నా ఆందోళనలలో ఉన్నారు.అయితే ప్రధాన రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎం.పి. అభ్యర్థుల ను ఎప్పుడు ప్రకటిస్తాయో మరి వేచి చూడాల్సిందే

## రాజన్న రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేసిన సంక్షేమ పథకాల జాడ నేడు లేదన్నారు. రాజన్న రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. ఆనాడు స్పెషల్స్ స్టేటస్ కోసం ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి వాళ్ళ ఎంపీలతో మూకుమ్మడిగా రాజీనామాలు చేయించిన వ్యక్తి నేడు అధికారంలోకి వచ్చాక ప్రత్యేక హెూదా వూసే లేదు అన్నారు. వైసిపి ప్రభుత్వం కేంద్రంపై ఉద్యమాలు చేసిన పాపనే పోలేదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక రాజధానికి అడ్రస్ లేకుండా పోయిందన్నారు. వీళ్ళ స్వార్ధ ప్రయోజనాల కోసం, స్వ లాభాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాన్ని కేంద్రం వద్ద తాకట్టు పెట్టిన వ్యక్తులు చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. కులమాతాల మధ్య చిచ్చుపెట్టే మతతత్వ పార్టీ బిజెపిని రాజశేఖర్ రెడ్డి ఆనాడే దూరం పెట్టారని అన్నారు. ఏపీలో నడుస్తుంది రాజశేఖర్ రెడ్డి పాలన కాదని రాజశేఖర్ రెడ్డి పాలనలో నేరుగా ఎంపీలు ఎమ్మెల్యేలు కలిసే వారని, జగన్ ను కలవడానికి వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలకు అపాయింట్మెంట్ కూడా దొరకని దుస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వం వైభవం రావాలంటే గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఎన్ రఘువీరా రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజ్.బీసీ, ఎస్సి, ఎస్టీ సెల్ నేషనల్ కో ఆర్డినేటర్ కొప్పుల రాజు, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, పిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, పి సీ సీ వర్కింగ్ సెక్రెటరీరుత్తల శ్రీరామ్ మూర్తి, ఏ పీ ఐఆర్సీ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావు, ఏపి ఎన్ఎస్ యూఐ ప్రెసిడెంట్ నాగ మధు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాంటియా కుమారి, షేక్ శంకర్ శాంతి కుమారి, మూలా వెంకటరావు, వంతల సుబ్బారావు, గొంపా గోవింద్, మీసాల సుబ్బన్న, వేగి వెంకటేష్, గజట శ్రీనివాస్, అనంత రావు, ఎంవీఅర్ రాహుల్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్న వైసీపీ

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంత వరకు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ కానివ్వబోమని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల స్పష్టం చేశారు.విశాఖ ఉక్కు కర్మాగారం వద్ద జరుగుతున్న నిరసన దీక్ష శిబిరాన్ని ఆమె సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంత వరకు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటు పరం కాదని, కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోదని కుండ బద్దలు కొట్టారు. స్టీల్ ప్లాంట్‌కు రాహుల్ గాంధీని తీసుకువచ్చి హామీ ఇప్పి స్తామని వెల్లడించారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి.. ఉద్యో గాలు రాని వారికి ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. స్టీల్ ప్లాంట్ విశాఖకే కాదు ఆంధ్రాకే తలమానికమని అన్నారు. ప్లాంట్‌కి కష్టాలు వస్తే కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాకే కర్మాగారం విస్తరణ జరిగిందని గుర్తు చేసుకున్నారు. గనులకోసం ట్రైపార్టీ అగ్రిమెంట్ వైఎస్ హయాంలోనే జరిగిందని చెప్పారు. లాభాల్లో ఉన్న ప్రాజెక్టను ప్రైవేటీకరణ చేసి అమ్ముతున్నారంటే సిగ్గు పడాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్ వంటి కంపెనీలు ఉంటేనే కార్మికులకు ఉపాధి దొరుకుతుందని వైఎస్.షర్మిల అన్నారు. ప్రభుత్వ ఆస్తులను ఇప్పటి సీఎం గాలికి వదిలేశారని ఆరోపించారు. గంగవరం పోర్ట్ ను కేవలం రూ.600 కోట్లకే అదానీకి అమ్మేశారని విమర్శించారు. నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వకుండా 30 వేల కుటుంబాలను రోడ్డుపై పడేశారని మండిపడ్డారు. ప్రత్యేకహెూదా వస్తే రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వస్తాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దోచుకోవడం అలవాటుగా మారిందని వైఎస్.షర్మిల ఆక్షేపించారు. ప్రత్యేక హెూదా కోసం అధికార, ప్రతిపక్షాలు పట్టించుకోవడం లేదు. వారి స్వలాభం కోసం ప్రత్యేక హెూదాను తాకట్టు పెట్టాయి. ఏపీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ లేకపోయినా రాష్ట్రాన్ని గుప్పిట్లో పెట్టుకుంది. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపడితే మొదటి సంతకం ప్రత్యేక హెూదా మీదే అని రాహుల్ చెప్పారు. కాంగ్రెస్ వస్తేనే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగుతుంది. ఏపీకి ప్రత్యేక హెూదా వస్తుంది అని వివరించారు. ఉద్యోగాలు రాని 8 వేల మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించేలా పోరాటం చేస్తామని, సపోర్ట్ సిస్టం గా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందన్నారు. విశాఖ ఉక్కు ను ప్రైవేటీకరణ చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని అనుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ హయాంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ స్టీల్ లాభాల్లో ఉందన్నారు. 3 మిలియన్ టన్నులు ఉన్న ఉత్పత్తిని 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి కి పెంచారని ఇప్పుడు ఐరెన్ ఓర్ ఇవ్వకుండా విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ కి కాళ్ళు చేతులు విరిచేశారని ఆరోపించారు. నష్టాల పేరు చెప్పి ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని, కష్టం వస్తె ప్రభుత్వానికి చెప్పుకుంటారు...ఇక్కడ ప్రభుత్వమే పెద్ద దొంగ..అంటూ దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్న జింక్ ఫ్యాక్టరీ నీ వేదాంత కి ఇచ్చారని, జింక్ ఫ్యాక్టరీ కాస్త రియల్ ఎస్టేట్ అయిందన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ నేతలు జేడీ శీలం, రఘు వీరారెడ్డి, గొంప గోవింద్ తదితరులున్నారు.

# చినదొడ్డిగల్లులో అనితమ్మ పల్లె పలకరింపు



నక్కపల్లి: మండలంలోని చినదొడ్డిగల్లులో అనితమ్మ పల్లె పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయబోయే సంక్షేమ పథకాలను వివరించారు. బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటి ద్వారా ఆడ్డనిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడాబిడ్డకు నెలకు 1500చొప్పున అందజేస్తామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత గ్యాసు సిలిండర్స్ అందిస్తామని అన్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.బాబుతోనే ప్రజలకు సంక్షేమం అన్నారు.ఈ కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్,వెలగా శ్రీను,కొప్పిశెట్టి బుజ్జి,ఆకేటి శాంతి,గింజాల లక్ష్మణరావు,మేరుగు నాగెశ్వరరావు,ఎరిపిల్లి అప్పలరాజు తదితరులు పొల్గొన్నారు

# కుట్ర కోణంతోనే రాజీనామా ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

మసాజ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. రాజ్యసభ ఎన్నికల నేపధ్యంలో నా రాజీనామాను నిబంధనలకు విరుద్ధంగా ఆమోదించారని, నేను చేసిన రాజీనామా కు కట్టుబడిఉన్నానని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలోనే గంటా శ్రీనివాసరావు రాజీనామా ను ఆమోదించారని, రాజీనామా చేసి మూడు సంవత్సరాలు అయితే ఇప్పుడే రాజీనామా ను ఎందుకు ఆమోదించారని ప్రశ్నించారు. స్పీకర్ కార్యాలయం వారు ఇప్పటివరకు గాడిదలు కాస్తున్నారా...గంటా రాజీనామా ఆమోదం పై న్యాయపోరాటం చేస్తాం..అంటూ విమర్శించారు. అవినీతి మంత్రులకు జగన్ కొమ్ముకాస్తున్నారని, మంత్రి రోజా అవినీతి పై విచారణ జరిపి మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. జగన్ కు మూడు రాజ్యసభ స్థానాలలో ఒక రాజ్యసభ స్థానం జారిపోవడం ఖాయమన్నారు. కోడి గుడ్డు మంత్రి దావోస్ వెళ్లకుండా పైన తిరుగుతున్నారని, సీఎం జగన్ దావోస్ వెళ్లకుండా తాడేపల్లిలో దుప్పటి కప్పుకుంటున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, దక్షిణ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, వైసీపీకి మధ్య ప్రభుత్వ సంబంధాలే

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో నిర్మించిన మెడికల్ కాలేజీలు, భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట పోర్టు, అదానీ డేటా సెంటర్, గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సచివాలయాలు, వెల్నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు వారికి కనిపించలేదా? ఇది అభివృద్ధి కాదా? వీటన్నిటి పైన చర్చించేందుకు తమ సిద్ధంగా ఉన్నామని అమర్నాథ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో జరిగే రాజకీయ యుద్ధానికైనా, అభివృద్ధిపై చర్చించేందుకైనా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసిన కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎల్లప్పుడు శత్రువుగానే చూస్తారని మంత్రి అమర్నాథ్ అన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రి అమర్నాథ్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్న అంశంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొందని, దీనిపై స్పష్టత ఇవ్వాలని మంత్రి అమర్నాథ్ ను మీడియా కోరగా ఈ విషయంలో నాకన్నా ఉత్కంఠ టిడిపి, జనసేనకు ఉందని సమాధానం ఇచ్చారు. ఇంకా ఎన్నికల నోటిఫి కేషన్ రాలేదు తనను ఏ సమయంలో ఎక్కడ ఎలా ఉపయోగించుకోవాలో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి తెలుసని, నా బాధ్యత ఆయనే చూసుకుంటారని అమర్నాథ్ తేల్చి చెప్పారు. రాష్ట్ర మంత్రిగా తనకు కొన్ని బాధ్యతలు ఉన్నాయని అమర్నాథ్ చెబుతూ, రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలకు నెట్వర్క్ సౌకర్యం మరింతగా పెంచేందుకు జియో సంస్థ ఏర్పాటుచేసిన 250 టవర్స్ ను జగన్ మోహన్ రెడ్డి గురువారం వర్చువల్ గా ప్రారంభించనున్నారని చెప్పారు.

భీమిలి సభనుంచే ఎన్నికల శంఖారావం...!

ఈనెల 27వ తేదీన భీమిలి నియోజకవర్గం లో నిర్వహించే భారీ బహిరంగ సభ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ క్యాడర్ తో భేటీ అవుతారని, ఆ తర్వాత ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు వెళ్లాలన్న విషయంపై క్యాడర్కు దిశా నిర్దేశం చేస్తారని, అంతే కాకుండా రాష్ట్రంలో ఇప్పటివరకు తమ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తారని ఆయన తెలియజేశారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు పరిశీలించామని అమర్నాథ్ వివరించారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి ఘనవిజయాన్ని సాధించారని, ఈసారి కూడా అదే సంప్రదాయం పాటించి అంతకన్నా ఎక్కువ మెజార్టీని సాధిస్తారని ఆయన దీమా వ్యక్తం చేశారు.

# ఓటర్ హెల్ప్ లైన్ యాప్ పై అవగాహన కలిగించాలి.



అనకాపల్లి, జనవరి 24, మేజర్ న్యూస్: ఓటర్ల జాబితాలో తమ పేరును, బూత్ గుర్తించడం వోటర్ హెల్ప్ లైన్ యాప్ గూర్చి అందరికీ అవగాహన కలిగించాలని రాజకీయ పార్టీలను జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ http://electoralsearch.eci.gov.in% వెబ్ సైట్ ద్వారా కూడా తమ ఓటును గుర్తించవచ్చని చెప్పారు. వోటర్ సేవ పోర్టల్ లో పేరు, గుర్తింపు కార్డు ఎపిక్ నెంబరు, రిజిస్టర్ మొబైల్ నెంబరు దేనితోనైనా తమ ఓటు ఏ పోలింగ్ బూత్ లో ఉన్నదీ గుర్తించవచ్చున్నారు. జాబితాలో తమ పేరు లేనట్లయితే ఫారం6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కలెక్టర్ కార్యాలయం లో , ప్రతి నియోజకవర్గ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఈవీఎం అవగాహన కేంద్రం ఉందని, అలాగే ప్రతి నియోజకవర్గంలో ఒక ఈవీఎం సంచార వాహనం పర్యటిస్తున్నదని దానిద్వారా ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పి. నాగేశ్వరరావు( బిజెపి), బి.శ్రీనివాసరావు (టిడిపి) ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్ ఏ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను అడ్డంగా నరికేశారు!

(మొదటి పేజీ తరువాయి)

సంచలనమైంది. ఈ భవన నిర్మాణానికి ముందే జీవీఎంసీకి చెందిన స్థానిక ఉద్యోగులకు భారీగా ముడుపులు ముట్టజెప్పడం కారణంగానే ఆ యజమాని బరి తెగించి సమాధానం చెబుతున్నారని అనుకుంటున్నారు. చెట్ల నరికి వేతపై స్థానిక జీవీఎంసీ వార్డు అధికారులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని అందుకే ఆ ఇంటి యజమాని ఇష్టానుసారంగా జీవీఎంసీ రోడ్డుపై ఉండే చెట్లను నరికేస్తున్నాడని అంటున్నారు. రేపటి నుంచి ఎండలు మండిపోతుంటాయని ఆ రోడ్డులో నిలవడానికి నీడ లేకుండా చేసిన ఆ యజమానితో వేలాది మొక్కలు నాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జీవీఎంసీ హార్టికల్చర్ విభాగం ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటుతుంటే ఇలాంటి తల తిక్క యజమానులు ఆ మొక్కలను ధ్వంసం చేయడం పట్ల ప్రకృతి ప్రేమికులు మండిపడుతున్నారు.

# వైభవంగా గవరపాలెం గౌరీ పరమేశ్వరుల వార్షిక కళ్యాణం

అనకాపల్లి, జనవరి 24, మేజర్ న్యూస్: అనకాపల్లి గవరపాలెం లో వేంచేసియున్న శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయం వద్ద శ్రీ గౌరీ పరమేశ్వరుల వార్షిక కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణంలో కమిటీ ఛైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయ్డు, సింధుజ దంపతులచే అతి ఘనంగా నిర్వహించారు. వధూవరులుగా అలంకృతమైన గౌరీపరమేశ్వరుల కళ్యాణం విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించి అనంతరం ఆలయ పురోహితులు నేతేటీ సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

కోలాహలంగా సారె ఊరేగింపు...

తీన్మార్, బ్యాండ్, సన్నాయిమేళం, తాడుపెద్ది సేవ వంటి మేళతాళాల నేపథ్యంలో డిజే దరువుల సందడిలో వేలాది మంది యువకులు, సుమారు వెయ్యి



**సారె ఊరేగింపు ప్రారంభించిన పట్టణ సీఐ జి శంకర్రావు**



మంది ముత్తయిదువులు బూరెలు, అరిసెలు, గవ్వలు, సున్నిపాకులు, పూతరేకులు, జంతికలు, మురుకులు, పాలముంజెలు వంటి తినుబండరాలతో పాటు పసుపు కుంకుమలు, విబూదిలింగం, చీరలు, కాయగూరలు, వాహనములు, ఇంటి ఫర్నిచర్ లను కూడా సతకంపట్టు నుండి సంతబయల, చింతావారి వీధి, మెయినురోడ్డు, పార్కు జంక్షన్ మీదుగా పురవీధుల గుండా ఊరేగించారు. ఈ ఊరేగింపును పట్టణ సీఐ జి శంకర్రావు ప్రారంభించారు.

అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు. అంగరంగ వైభోగంగా జరిగిన ఊరేగింపు ఈ సారె ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల మహాలక్ష్మి నాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల బాబురావు, శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పి.వి.రమణ, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ, పెంటకోట జగది, సూరిశెట్టి నర్సింగరావు,బుద్ధ భూలోకనాయుడు, కొణతాల కృష్ణంరాజు, కాండ్రేగుల శ్రీను, కే ఎం నాయుడు, పొలిమేర శ్రీను, పెంటకోట సన్యాశినాయ్డు, గండేపల్లి మురళీ, దొడ్డి భోగేషు, బుద్ధ సంతోష్, పెంటకోట సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, మళ్ళ రాజు, కొణతాల లోకేష్, పొలమరశెట్టి సూర్య, దొడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సభకు తరలి వెళ్లిన నాయకులు., కార్యకర్తలు



**పాయకరావుపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:**నకాపల్లిలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సభకు పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి నారాయణ చక్రవర్తి, సూర్య ప్రకాష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కించుమండ సంతలో విస్తృత తనిఖీలు



**డుంబ్రిగుడ, జనవరి 24, మేజర్‌న్యూస్:-** మండలంలోని కించుమండ సంత లో లీగల్ మెట్రాలజీ అధికారులు బుధవారం జరిగిన సంతలో విస్తత తనిఖీలు చేపట్టారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ కంట్రోలర్ పీడీవీ అపల్సరాజు ఆధ్వర్యాన అనకాపల్లి, గాజువాక ఇన్స్పెక్టర్లు బాస్కర రావు, ఉమాసుందరి, కమిషన్ ఏజెంట్లు కలిసి సంతలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయ, కిరణా దుకాణాల్లో తనిఖీలు చేపట్టి, సీలు లేని వాటిని గుర్తించి అయిదు కేసులు నమోదు చేశారు. గిరిరైతులు తీసుకొచ్చిన సరకులను దర్మకాటాపై తూకం వేసి సరి చూసుకున్నారు. రాబోవు రోజుల్లో గిరిజన సంతల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి గిరిజన రైతులకు మోస గించిన వారిపై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. అనంతరం హుకుంపేట మండల పెదగరువులోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సందర్శించి తూకాల్లో మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు మోసాలపై పాల్పడకుండా ప్రతి వస్తువు కాటాపై తూకం వేసి కచ్చితమైన తూకం వేసి సరకులను ఇవ్వాలని వ్యాపారస్తులకు సూచించడం జరిగిందిని తెలిపారు.

## పేరుకే ఆశారా టీడీపీ హయాంలో వడ్డీలేని రుణాలు అందరికి ఇచ్చాము

**మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్**



పాడేరు,జనవరి 24,మేజర్ న్యూస్ :మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి. శ్రావణ్ కుమార్ బుధవారం తన క్యాంప్ కార్యాలయం లో విలేకర్లసమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ... డ్వాక్రా మహిళలకు వైసిపి ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసిందని, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం అయిందని,టి ఎస్ పి రుణాలు ఇవ్వడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అవ్విందని, 2019 సంవత్సరములో వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పుడుఏ సంఘాలు ఉన్నాయో ఆ డ్వాక్రా గ్రూపులకు మాత్రమే వైస్ ఎస్ ఆర్ ఆసరా ఇస్తున్నారే తప్ప నాలుగున్నర ఏళ్లలో నూతనంగా ఏర్పడిన డ్వాక్రా సంఘాలకు ఎవరికీ ఆసరా ఇవ్వటం లేదని, డ్వాక్రా మహిళా సంఘాలు వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.టిడిపి హయాంలో పసుపు కుంకుమ పేరుతో రుణాలు అందరికి ఇచ్చామని, లోన్ కోసం జనరల్ స్త్రీ నిధి సాంబృద్ధి పొదుపు ఒక సంఘము 7200 పడితే ఆ సంఘంలో ఒకరికి మాత్రమే ఇస్తున్నారని అది కూడా రూ 1/- రూపాయి వడ్డీకే మాత్రమే నని,తెలుగుదేశం పార్టీ కి తిలకం దిద్దడానికి చంద్రబాబు ని ముఖ్యమంత్రి చెయ్యడానికి సిద్ధమౌతున్నారని అన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే నని దిమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమానికి,దారెలా సర్పంచ్ పాండు రంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

పాయకరావుపేట జనవరి 24 మేజర్‌న్యూస్:డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రామరాజు ఫౌండేషన్ వారు సంయుక్తంగా రూ.6,00,000/-ల వ్యయంతో నిర్వహిస్తున్న "సంస్కార్" అనే కార్యక్రమమును డెక్కన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.వి.ఎల్. పి.రాజు ఎస్.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాజానగరం,ఎస్. నర్సాపురం,పెదరామభద్రపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల లో 8 వ తరగతి విద్యార్థులకు 35 రోజులపాటు రోజుకు 2 గంటల పాటు సుశిక్షుతులతో భారతదేశ సంస్కృతి,నాగరికత,సాంప్రయాదాయాలు, వ్యక్తిత్వ వికాసం,కెరీర్ గైడెన్స్ మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక శిక్షణను ఇవ్వనున్నారు.విద్యార్థులందరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని మంచి వ్యక్తిత్వమును పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పాయకరావుపేట మండలం లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల లోని సుమారు 800 మంది పదవ తరగతి విద్యార్థులకు జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం వారిచే ముద్రించబడిన,డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం సమకూర్చిన రూ.1,60,000/- ల విలువైన స్టడీ మెటీరియల్



పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డెక్కన్ ప్రతినిధులు శ్రీ పి.వి.ఎస్. ఎస్. రాజు, ఎన్. సూర్యనారాయణ రాజు, బి.వెంకటపతిరాజు,రామరాజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సి. ఏ.రామరాజు,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం.ఝాన్సీ, కోడి శ్రీనివాసరావు,షేక్ రాం రహీం మరియు రామరాజు ఫౌండేషన్ ప్రతినిధులు సి.హెచ్. అప్పలనాయుడు,కె.ధనుంజయ్,కె.ఎల్. మోహనరావు పాల్గొన్నారు

## క్రీడల్లో యువత అంతర్జాతీయంగా రాణించాలి



**అక్కయ్యపాలెం జనవరి 24, మేజర్‌న్యూస్:** క్రీడల్లో యువత అంతర్జాతీయంగా రాణించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం.. ఆంధ్రా స్పోర్ట్స్ టోర్నమెంట్ ను ప్రారంభించారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు.ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి కైలాసపురం డివిల్ బి గ్రౌండ్స్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం.. ఆంధ్రా స్పోర్ట్స్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను బుధవారం కె.కె రాజు ప్రారంభించారు.అనంతరం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గ్రామస్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అంతర్జాతీయంగా క్రీడల్లో పాల్గొనే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు చర్యలు చేపట్టారని అలాగే క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అఖిల ,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు భరణి,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,పి.ఉష్రశ్రీ,రెయ్యి వెంకట రమణ,కె.వి.యస్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,నీలి రవి,బులుసు జగదీశ్,పేడాడ రమణికుమారి,ఆళ్ల శివ గణేష్,కృష్ణారావు మాస్టర్,అంబటి శైలేష్,వసంతల అప్పారావు,పైడి శ్రీను,బొడ్డేటి కిరణ్,రామ్మోహన్,కె.చిన్న,గంగా మహేష్,సబ్బవరపు శ్రీను,సంతోష్, ప్రసన్న,సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం



**అనకాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్మించిన సుందరమైన టిడ్కో గృహాలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, పూర్తి హక్కులతో రిజిస్ట్రేషన్ చేసి పేద లబ్ధిదారులకు అంద జేస్తోందని 80 వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ పేర్కొన్నారు. జీవీఎంసీ అనకాపల్లి జోన్ 80 వ వార్డు 19 సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు బుధవారం టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నీలిమా భాస్కర్ మాట్లాడుతూ సత్యనారాయణపురం పంచాయతీలో నిర్మించిన గ్రుహాలకు రహదారులు, కాలువలు, వీధి దీపాలు, సురక్షిత తాగునీరు తదితర అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని హక్కులతో రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కన్వీనర్లు, పార్టీ నాయకులు శేఖర్, సన్యాసినాయుడు, పరమేష్, కండ్రేగుల దేవా, కృష్ణ, లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది, వాలంట్రిలు, గృహసరధులు పాల్గొన్నారు.



## స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన డి నవీన్ కుమార్..



పాడేరు,జనవరి 24,మేజర్ న్యూస్ :స్థానిక జిల్లా కేంద్రం లో జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా జిల్లా కేంద్రంలో బి నవీన్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. కాశీబుగ్గ ఎస్ హెచ్ ఓ గా పనిచేసే బదిలీపై పాడేరు రావడం జరిగిందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తన పరిధిలో పాడేరు,26 పంచాయితీలు,హుకుంపేట,33 పంచాయితీ లు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సమర్థవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో స్థానిక మీడియాతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక జిల్లా అధికారుల సహాయ సహకారాలతో సిబ్బంది సహాయంతో ఇక్కడ భౌగోళిక పరిస్థితులను పరిశీలించి గిరిజన ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని గిరిజన ప్రజలు యువతి యువకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా అవగాహన కలిగి సమాజానికి, తమ ప్రాంతానికి మేలు కలిగే విధంగా జీవించాలని సూచించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు మీడియా సోదరులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక మీడియా సోదరులతో పరిచయమైయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



భీమునిపట్నం, జనవరి 24, మేజర్ న్యూస్ : భీమునిపట్నం కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కేసల అప్పారావు ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ చెడు అలవాట్లకు లోను కాకుండా ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదవాలి . తల్లిదండ్రులను, లక్ష్యాన్ని మర్చిపోకూడదు అన్నారు. ఏ పి ఎస్ సి పి సి ఆర్ ఉమెన్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ చైల్డ్ కమిటీ వాళ్ళు విద్యాలయం లో బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. డీఈఓ చంద్రకళ తన కుటుంబ నేపథ్యాన్ని గురించి చెప్పి తను బాగా చదువుకోవడం వల్లనే ఈ రోజు ఈ స్థాయి లో ఉన్నానని, అప్పుడు ఇప్పుడు ఉన్న అవకాశాలు కూడా లేవని అయినా కష్టపడి చదివాను. కానీ మీకు అన్ని అవకాశాలు ఉన్నాయి కాబట్టి బాగా చదువుకోవాలి అని చెప్పారు. పీడీ శ్రీమతి వెంకటేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్ల అని నిరాశ పడకూడదు , ఆడపిల్లలకు ఏమైనా సమస్యలు వస్తే హెల్ప్ లైన్ ఎన్ ఓ కి ఫోన్ చేయండి.డీసీపీఓ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఆడపిల్లల భద్రత గురించి చెప్పారు. బాగా చదువుకోవడం వల్ల మన స్థితి గతులు, తల్లిదండ్రుల స్థితిగతులు కూడా మార్చబడతాయి అని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వెంకటలక్ష్మీ చెప్పారు. %జఔజ% మెంబర్ సూర్య నారాయణ మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదువుకోవాలి , స్థిరపడాలని చెప్పారు. సమగ్ర శిక్షా ఏపీసి పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆడపిల్లల హక్కులు, వాటి పరిరక్షణ గురించి చెప్పారు . రాజ్యాంగంలో అంబేద్కర్ రాసిన బాలల హక్కుల గురించి , వాటి పరిరక్షణ గురించి బాధ్యత తీసుకోవాలని చెప్పారు. బాలికల దిశా నిర్దేశం ,లక్ష్యం గురించి చెప్పారు. జి సి డి ఓ కలేషా బేగం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగా కుమారి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు

**సార్వత్రిక ఎన్నికలు- 2024 సంబంధించి..**

## సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎస్పి తూహిన్ సిన్హా**



పాడేరు,జనవరి 24,మేజర్‌న్యూస్ :రాబోవు సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అల్లూరి సీత రామ రాజు జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా పోలీసులకు ఆదేశాలు జరిచేశారు.జిల్లా పరిదిలో ఎవరైనా సారాయి, గంజాయి మరియు డ్రగ్స్ అమ్మినా, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా శాంతికి భంగం కలిగించేలా వ్యవహరించేందుకు అవకాశంఉన్న వ్యక్తుల కదలికలపై గట్టి నిఘా ఉంచి బైండోవర్లను విస్తృతం చెయ్యాలని ఎస్పీ స్పష్టమైన ఆదేశాల ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాలు పై ఉక్కుపాదం మోపుతామాని హెచ్చరించారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి వారిలో సత్ప్రవర్తన వచ్చేందుకు వారిని బైండోవర్ చేస్తామాని తెలియచేసారు.జిల్లా పరిధిలో ఎవరైనా సారాయి, అక్రమ మద్యం, గంజాయి, డ్రగ్స్ అమ్మినా, రవాణా చేసిన సమాచారం ఇవ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామాని తెలియచేసారు. సమాచారం తెలియచేయవాల్సిన ఫోన్ నెంబర్ 93811 23100 ఒక ప్రకటనలో తెలిపారు.

## అనకాపల్లికి ఫార్మా కాలేజీ తీసుకురావాలి

**- బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి**



అనకాపల్లి, జనవరి 24, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లాలో నిరుద్యోగ సమస్య పరిష్కారంలో భాగంగా అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఒక ఫార్మా కాలేజీ ఏర్పాటు కావల్సి ఉందని ప్రముఖ సంఘ సేవకులు, బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. బుధవారం ఆయన నేటి దిన పత్రిక సూర్య తో మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో ఫార్మా ఇండస్ట్రీ ఎక్కువగా ఉందని, కానీ ఫార్మా చదువుకున్న యువత లేరని, ఉన్న వనరులను ఉపయోగించుకుంటే నిరుద్యోగ సమస్య తగ్గుతుందన్నారు. ఇటీవల నేను ప్రముఖ ఫార్మా దిగ్గజం లారస్ లాబ్స్ అధినేత సత్యనారాయణతో ఒక సమావేశంలో మాట్లాడానని అన్నారు. ఆయన కంపెనీలో సుమారు 9 వేల మంది పనిచేస్తున్నారని, లోకల్ యువతకు ఎందుకు ఉపాధి ఇవ్వ లేకపోతూన్నారని అడిగినప్పుడు ఆయన స్పందిస్తూ ఇక్కడ ఇంత ఫార్మా ఇండస్ట్రీ, ఎస్ఈజెడ్ ఉన్నప్పటికీ ఫార్మా చదువుకున్న యువత లేరని అన్నారని అప్పుడు నాకు అనిపించిందన్నారు. విజన్ అనకాపల్లిలో భాగంగా ఒక ఫార్మా కాలేజీ ను అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తే చాలా మంది ఫార్మా ఆధారిత స్కిల్ లో ఉత్తీర్ణులు అవుతారు. వారికి కావల్సిన నైపుణ్యాన్ని మా బైరా ఫౌండేషన్ ద్వారా ట్రైనింగ్, నాలెడ్జ్ సెంటర్లను ఎర్పాటు చేసి ఆయా ఫార్మాలకు అవసరం అయిన స్కిల్స్ ను నేర్పించినట్లైతే అప్పుడు నిరుద్యోగ సమస్య చాలా వరకు తగ్గుతుందని భావించానని అన్నారు. అవకాశం ఇస్తే తప్పకుండా చేసి చూపిస్తానని కూడా ఆయన హామీ ఇచ్చారు.

## జిల్లా కలెక్టర్ కు ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు



పాడేరు, జనవరి 24,మేజర్ న్యూస్ :జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా ఎన్నికల కమిషన్ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేసింది. బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ కేటగిరి కింద ఉత్తమ ప్రాక్టీసెస్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అత్యధిక మంది %ూఎు+% వ్యక్తులను (18,012) ఓటర్లుగా నమోదు చేయించినందుకు గాను ఎన్నికల కమిషన్ ఈ అవార్డును ప్రకటించింది. అదేవిధంగా జి.మాడు గుల మండలం 25వ నంబర్ పోలింగ్ కేంద్రం బి.ఎల్.ఓ ఉత్తమ బి.ఎల్. ఓ గా ఎం పికయ్యారు. రేపు గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డులను అందజేయటం జరుగుతుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు, బి.ఎల్.ఓ కు సమాచారం అందింది.



## ఘనంగా జాతీయ బాలికాల దినోత్సవం



మెలియాపుట్టి జనవరి 24 మేజర్ న్యూస్జాతీయ బాలికా దినోత్సవ సందర్భంగా కరజాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సేవ్ గర్ల్స్ నినాదంతో విద్యార్థులు మానవ హారం చేశారు.. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే శ్రీరాములు మాట్లాడుతూ ఆడపిల్లలు చదువు ఇంటికే వెలుగుని ప్రతి ఒక్కరూ ఆడపిల్లలని చదివించాలని చదివిస్తే అన్ని రంగాల్లో వాళ్ళ అభివృద్ధి చెందుతారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎల్ వీ చలం సి హెచ్ యతిరాజారావు అర్జున బాలరాజు పి బుడ్డు సింహాచలం, ప్రసాద రావు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న పల్లెలు

**- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

**- పలు చోట్ల ప్రభుత్వ భవనాలు, రోడ్లు ప్రారంభం**

**దేవరాపల్లి, జనవరి 24,మేజర్‌న్యూస్ :** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని మారేపల్లి, కలిగొట్ల గ్రామాలలో బుధవారం పర్యటించి ప్రభుత్వ భవనాలు, రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అత్యున్నత సేవలతో పాటు పశువులకు మెరుగైన వైద్య సేవ అందిస్తున్నామని,వైయస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య అందిస్తున్నామని,అదే విధంగా స్థానికంగా వైద్య సేవలు అందించే సిబ్బంది ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వ్యాధి గ్రస్తులకు నిబద్ధతతో సేవలు అందించాలని, అరోగ్య కేంద్రానికి పరిమితం కాకుండా గ్రామంలో పర్యటించి మెరుగైన ఆరోగ్య గ్రామాన్ని రూపు దిద్దేందుకు పాటు పడాలని వైద్యాధికారులకు మంత్రి సూచించారు.అస్తవ్యస్తమైన రోడ్లను మంత్రి చొరవతో ప్రజలకు ప్రయోజ



నకరంగా రూపుదిద్దుకుందని, గ్రామాల్లో అంతర్గత రోడ్ల ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మారేపల్లి గ్రామంలో రూ 23.94 లక్షల రూపాయల ( ఉపాధి హామీ) నిధులలో నూతనంగా నిర్మించిన గ్రామ వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని, కలిగొట్ల గ్రామంలో రూ 20.80 లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను,అదే గ్రామంలో రూ 17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, కలిగొట్ల -అర్జునగిరి రోడ్డు నుంచి బందారు పాలెం కు 87 లక్షల



తో 1.51 కిలోమీటర్ల మేర నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు. కలిగొట్ల గ్రామంలో దిబ్బగరువు నుంచి కొటకలసత్యం కల్లం వరకు రూ 27.50 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జెడ్పిటిసి కర్రి సత్యం, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, ఆయా గ్రామ సర్పంచులు ఆవుగడ్డ కన్నతల్లి, గొర్రుపోటు సుధారాణి, ఎంపీటీసీలు ఆవుగడ్డ రమాదేవి, రుత్తుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మన శంకరన్న



**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** వైయస్సార్ ప్రభుత్వంలో పేద మధ్య బడుగు బలహీన వర్గాలు పడుతున్న కష్టాలు వారి సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాకుళం పట్టణంలోని ఏడవ వార్డు రెళ్ళ వీధిలో ఇంటింటికి మన శంకరన్న పేరుతో కార్యక్రమా న్ని నిర్వహించారు. ప్రజలతో మమేకమై గడపగడపకు తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజలకు జరిగే మేలు నేరుగా వివరిస్తున్నారు.ప్రజలతో వారి సమస్యలు తెలుసుకుని రాబోయే రోజుల్లో పరిష్కార మార్గాలు వారికి ఏ విధంగా తెలుగుదేశం ప్రభుత్వ సహాయపడుతుందో .. తెలియజేస్తున్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ప్రజల సమస్యలతో ఏవిధంగా సతమతమవుతున్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే తెలుగుదేశం పార్టీ కి తిరిగి అధికారంలోకి తీసుకురావాలని, మళ్లీ నారా చంద్ర బాబు నాయుడు గారిని ముఖ్య మంత్రి చేయాలి అని పార్టీని అధికారంలోకి తీసు కు రావాలి అని కోరారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటానని శంకర్ భరోసా కల్పించారు. ఇంటింటికి మన శంకరన్న కార్యక్రమానికి ప్రజలలో విశేష స్పందన కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఇంటి శంకర్, ఇంటి బాలకృష్ణ, అరుగుల రాము, జలగడుగుల తిరుముల రావు, జలాగడుగుల రాజేష్, అరుగుల భాస్కర్, మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, మాజీ కౌన్సిలర్ పాండ్రంకి శంకర్ , జిల్లా తెలుగదేశం పార్టీ కోశాధికారి మరియు కస్టర్ ఇంచార్జీ ఇప్పిలీ తిరుమల, నియోకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, మాజీ డైరెక్టర్ బొల్లా నాగేంద్ర యాదవ్, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు బోర గోవింద రావు అరసవిల్లి టిడిపి నాయకులు కొయ్యన రామ్మోహన్ రావు, మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు, దేవల్ల విస్సూ, మాజీ ప్రధాన మంత్రి 15 సూత్రాల అధ్యక్షులు భాషా షరీఫ్, తెలుగు యువత కార్యదర్శి గొండు శ్యామ్ సుందర్, భూసి రమేష్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ నిజం ఉందిన్, పాత్రుని వలస మాజీ సర్పంచ్ పంచి రెడ్డి అప్పలనాయుడు, రాష్ట్ర శ్రీ శయన సదికారిక కమిటీ డైరెక్టర్ చింతనిప్పుల రాజేంద్ర ప్రసాద్, మహిళ నాయకురాలు పేట పద్మ, నీలంశెట్టి తమ్మయ్య, వారధి సూర్య నారాయణ, 4వ వార్డ్ ఇంచార్జీ రెడ్డి సూర్య నారాయణ, రాయి కిరణ్, చీపురు రమణ, బలగ రమణ, లుకలాపు నాగరాజు, రాంది రామ రాజు, రవాడ భాస్కర్, గురుగుబిల్లి కమలనాథం, పొన్నాడ కిషోర్, పొన్నాడ ప్రసాద్, మైలపిల్లి మూర్తి, సాదు అజేయా, తంగి నర్సింగ్ రావుఅభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశం పార్టీలో రచ్చకెక్కిన విభేదాలు

## శంకర్ కార్యక్రమాలను అడ్డుకున్న లక్ష్మీదేవి వర్గం



**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో రచ్చ మొదలైంది. గుండ, గొండు వర్గాల మధ్య విభేదాలు బయటపడ్డాయి. ఇన్నాళ్ళు ఎవరికి వారు కార్యక్రమాలను నిర్వహించుకుంటుండగా గొండు వర్గానికి చెక్ చెప్పేందుకు గుండ వర్గం సిద్ధమైంది. శ్రీకాకుళం నగరంలోని ఇంటింటికి మన శంకరన్న కార్యక్రమాన్ని చేపట్టిన తెదేపా యువనేత, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గొండు శంకర్ ను శ్రీకాకుళం నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ ఆధ్వర్యంలోని కొందరు తెదేపా నేతలు అడ్డుకున్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ ఇన్ చార్జి గుండ లక్ష్మీదేవికి, స్థానిక నాయకులకి సమాచారం ఇవ్వకుండాఎలా నగరంలో పర్యటిస్తారని వారు కార్యక్రమాలు నగరంలో నిర్వహించేటప్పుడు ఇన్ చార్జికి తెలియకుండా చేయడం సమంజసం కాదని వారు ప్రశ్నించారు. శంకర్ తో పాటు ఆయన వెనుక కార్యక్రమంలో పాల్గొన్న వారిని సైతం మాదారపు వెంకటేష్ ఆ పార్టీ నేతలు నిలదీసారు. గొండు శంకర్ సైతం తానేమి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించడం లేదని, తెలుగుదేశం పార్టీ కోసమే పనిచేస్తున్నానని స్పష్టం చేసారు. ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశమైంది. గొండు శంకర్ పర్యటనను అడ్డుకున్నామని, భవిష్యత్ లో శ్రీకాకుళం నగరంలో ఇన్ చార్జి అనుమతి లేకుండా పర్యటిస్తే అడ్డుకుంటామని కూడా హెచ్చరించారు. వీడియోలను స్వయంగా తెదేపా నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ పోస్టు చేసారు. వాటిని గుండ లక్ష్మీదేవి వర్గీయులు వైరల్ చేసారు. శ్రీకాకుళం నియోజకవర్గ తెదేపా నేతలలో ఇప్పుడు ఇదే విషయంపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. శ్రీకాకుళం నియోజకవర్గ ఇన్ చార్జిగా మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఉన్నారు. గొండు శంకర్ రానున్న ఎన్నికలల్లో శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో గత అనేక రోజులుగా శ్రీకాకుళం నియోజకవర్గంలో ఆయన పర్యటనలు సాగిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. శంకర్ నాయకత్వాన్ని శ్రీకాకుళం రూరల్ గార మండలా లు,నగరంలోని కొందరు తెదేపా నేతలు బలపరుస్తున్నారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలలో వారంతా పాల్గొంటూ మద్దతు తెలియజేస్తున్నారు. శంకర్ తన సొంత డబ్బులతో అన్నా క్యాంటిన్ ను శ్రీకాకుళంలో నిర్వహిస్తూ నిత్యం ఎంతో మంది ఆకలిని తీర్చుతున్నారు. అనతికాలంలోనే ఆయన గుర్తింపు పొందారు. ఆపదలో ఉండే వారిని ఆదుకునేందుకు శంకర్ తన వంతు ప్రయత్నాలు మొదలుపెట్టడం. గుండ వర్గీయులకు నచ్చడం లేదు. శంకర్ పార్టీ ప్రతిష్టకు దెబ్బతీస్తున్నారని, లోపాయికారిగా వైసీపీతో ఒప్పందం చేసుకొని పార్టీ అధికార అభ్యర్థికి నష్టం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శిస్తూ పర్యటనను అడ్డుకున్న గుండ వర్గీయులు. తెలుగుదేశంలో రచ్చకెక్కిన విభేదాలను పరిశీలించిన ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ విస్మయం చెందారు.

# ఆసరా కాదు.. ఇది జగన్ రెడ్డి టోకరా

## తెదాపా నియోజకవర్గ ఇన్చార్జ్ శిరీష



**పలాస, జనవరి 24, మేజర్‌న్యూస్:** మహిళల మాంగల్యాలు తెంచిన జగన్ రెడ్డి ఇచ్చేది గోరంత... దోచేది కొండంత డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20 వేలు లబ్దిపొందారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ధి రూ. 15 వేలకు తగ్గిపోయింది. ఈ రకంగా 50 లక్షలమంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి టోకరా వేశారు. నేడు రాష్ట్రంలో కోటీ 14 లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షలకే కుదించారు. ఈ రకంగా 35 లక్షలమందికి మొండిచేయి చూపారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి రూ.2 లక్షల విలువ గల నాశిరకం మద్యం అమ్మారు. భార్యాబిడ్డలు తినాల్సిన కష్టార్జితాన్ని మద్యం ద్వారా జగన్ రెడ్డి దోచుకుతింటున్నాడు. నాశిరకం మద్యంతో 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. అందులో 30 వేల మంది అకాలమృత్యువాత పడ్డారు. నాశిరకం మద్యం ద్వారా మహిళల మాంగల్యాలు మంటగలుపుతున్నాడు కొని తినే ప్రతి వస్తువుపై ధరలు పెంచి ఒక్కో కుటుంబంపై 57 నెలల పాలనలో రూ.3 లక్షల భారం మోపారు. జగన్ ఇచ్చేది గోరంత దోచేది కొండంత. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీ రూ.5 లక్షలకు వర్తింపజేస్తే,దాన్ని జగన్ రెడ్డి రూ.3 లక్షలకు కోత కోసి మోసం చేశాడు. ఆ రూ.3 లక్షలకు కూడా సున్నా వడ్డీ కేంద్రమే భరిస్తోంది, ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా వసూలు చేశాడు. ఎ సెంటు పట్టాలో ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పులపాలు చేశారు. టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు ఇవ్వలేదు. చంద్రన్న అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి ఏడాది నుంచే 3 వేల ఇళ్లు ఇచ్చి ఉండేవారు. వాయిదాల వల్ల ఒక్కో అవ్వాతాత రూ. 30 వేలు నష్టపోయారు. పెళ్లి కానుకల రద్దు వల్ల కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారు. అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ.6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ.1000 మాత్రమే ఒక్క 2022లోనే మహిళలపై 25,503 నేరాలు జరిగాయి. 601 అత్యాచారాలు, 180 అత్యాచార యత్నం ఘటనలు వెలుగుచూశాయి. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4% కాగా, ఏపీలో మాత్రం 96.2% నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది. వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు మిస్సయ్యారు. 2019తో పోలిస్తే 2021 మహిళల అదృశ్యం ఘటనలు 43.45 %, చిన్నారుల అదృశ్యం ఘటనలు 53.61% పెరిగాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 57 నెలల్లో మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతున్నాయి. దిశా చట్టం ప్రచారార్భాటానికే పరిమితమైంది. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ కూడా కారణాలుగా ఉన్నాయి జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న 12.6% బాలికలు గర్భం దాల్చుతున్నారు. ఈ దారుణాల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉంది. ఇండియా టుడే సర్వే ప్రకారం ఏపీలో 1,33,447మంది వ్యభిచారకూపంలో చిక్కుకున్నారు. ఈ అమానుషాల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమకోతల వల్లే ఈ స్థితి వచ్చింది. అయినా మహిళలను బాగు చేశాను, మహిళలను ఉ ద్దరించాను అని జగన్మోహన్ రెడ్డి చెప్పుకోవడం మోసకారితనమే. అని పలాస నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతు శిరీష అన్నారు.

# బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం




**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం పట్టణ పరిది లోని, మహాలక్ష్మి నగర్ కాలనీలో గల శ్రీచైతన్య హై స్కూల్ లో 350 మంది బాలికలతో శ్రీమతి బి శాంతి శ్రీ, జిల్లా మహిళా శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారినీ వారి అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ఆర్ సన్యాసినా యుడు, సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు దేశ ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ కూడా ఎంపిక కాకపోవడం బాలికలపై ఉన్న వివక్షతకి అర్థం పడుతున్నట్లు తెలియజేశారు. బాలికలు, బాలురుకి ఏమాత్రం తీసిపోరని, సమాజంలో అవకాశాలు అందరికీ సమానంగా ఉన్నాయని తెలిపారు మరియు గర్భస్థ లింగ నిర్ధారణ నిర్మూలన చట్టం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయవల సిన అవసరం ఉందని తెలియజేశారు. తదుపరి శ్రీమతి బి శాంతి శ్రీ, జిల్లా మహిళా శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారినీ వారు మాట్లాడుతూ బాలికల సంరక్షణ, బేటి బచావో, బేటి పడావో (ఆడ పిల్లలను రక్షిద్దాం, ఆడ పిల్లలను చదివిద్దాం) అనే నినాదంపై అవగహన కల్పిస్తూ, బాలిక యొక్క రక్షణ, సంరక్షణ పై గుడ్ టచ్, బేడ్ టచ్ పై బాల్యవివాహాల నిర్మూలన కోసం అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె.వెంకటేశ్వరరావు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి, శ్రీమతి ఎస్.నీరజ, జిల్లా బాలల రక్షణ అధికారి శ్రీ కె.వి రమణ, ప్రిన్సిపాల్ శ్రీ ఆర్.రామ్ ప్రసాద్ గారు హాజరవడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ జిల్లాలో సెక్స్ రేషియో ప్రతి 1000 మందికి 927 మంది బాలికలు ఉన్నారని ఈ విధంగా బాలికల నిష్పత్తి తగ్గుతూ పోతే సమాజంలో అవాంఛనీయ సంఘటనలు, బాలికలపై లైంగిక దాడులు పెరిగి మరియు సమాజాభివృద్ధి కుంటూ పడటం జరుగుతుందని తెలియజేశారు. తర్వాత పాఠశాలలోని 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యలో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన బాలికలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. తర్వాత బాలి కల రక్షణకై అధికారులు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమం అనంతరము ఈ 350 మంది బాలికలు అధికారులు మరియు ఉపా ధ్యాయ సిబ్బందితో జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల నుండి మహిళా కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంస్థల బాలల రక్షణ అధికారి శ్రీ మెట్ట. మల్లేశ్వరరావు లీగల్ పిఓ శ్రీ తలే లక్ష్మణరావు, కౌన్సిలర్ ధర్మాన సీతారాములు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు



**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికల్లో తనకు పోటీ చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. శ్రీకాకుళం రూరల్ మండలం ఇప్పిలిలో జరిగిన వైయస్సార్ ఆసరా సంబరాల్లో ధర్మాన ఈ వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేస్తున్నానని ఇక విశ్రాంతి తీసుకుంటానని సీఎం జగన్ కు చెప్పాన న్నారు. రాజకీయాల్లో విసిగిపో యానని పార్టీ వ్యవహారాలు చూసుకుంటానని జగన్ కు ఇప్పటికే స్పష్టం చేశానన్నారు. తనకు పోటీ చేయడం ఇష్టం లేకపోయినా జగన్ మాత్రం అంగీకరించడం లేదన్నారు.పార్టీ కోసం ఈ ఒక్క సారి పోటీ చేయాలని సీఎం తనకు చెప్పారని ధర్మాన తెలిపారు.వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్నదానిపై ప్రజలే నిర్ణయం తీసుకోవాలన్నారు.

## మున్సిపాలిటీ 20వ వార్డులో

# పల్లే పల్లెకు పోదాం



**పలాస, జనవరి 24, మేజర్‌న్యూస్:** పలాస మున్సిపాలిటీ 20 వ వార్డు శివాజీ నగర్ లో పల్లెపల్లె కు అనే కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస ఇంచార్జీ గౌతు శిరిష నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు స్థ్తబ్ధంగా ఉన్న కార్యకర్తలు, ఓటర్లు, వైసిపి అసంతృప్తి నాయకులు టిడిపి లోకి చేరాలంటే వారిని కలిపికొని వెళ్లాలని. రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కొంతమంది కార్యకర్తలు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ను పరిశీలిస్తున్నామని రాబోయే ఎన్నికల్లో మా బూతు నుంచి అధిక మెజారిటీ వచ్చేలా పనిచేస్తాంమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, లోడగల కామేష్, కి ల్లీ ఆనంద్, గాలి కృష్ణ, బద్ద నాగరాజు అంబటి కృష్ణమూర్తి, కొండే నరసింహులు, నాబిల్లి శ్రీను, బద్దడ ఉమాకాంత్, కొత్త సత్యం, చెల్లూరి రామకృష్ణ, ఎవ్వరి మోహన్రావు, రవి, బద్రి కృష్ణారావు, డి ప్రసాదు, హనుమంతు జోగారావు కిల్లి రాధిక, హరిశంకర్,శాసన పూర్ మురళీ, సైన్ వల్లభ రావు,దాసరి చిన్న, నర్సింగులు, టంకాల రవిశంకర్ గుప్తా, పట్ట మల్లేష్, మల్ల శ్రీనివాసరావు,,వివిధ హోదాల్లో వున్న టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త దరఖాస్తులకు సప్లిమెంటరీ జాబితాలో చోటు

### డిఆర్వో ఎం.గణపతి రావు



**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు ఇతర సవరణల కోసం గడిచిన 41 రోజుల్లో 21,242 దరఖాస్తులు అందాయని జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతిరావు తెలిపారు. తన కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో 30వ వారపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా (ఎస్ ఎస్ ఆర్ 2024)లో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. తాజాగా వచ్చిన ఫారం 6, 7, 8 లను పరిశీలించి సప్లిమెంటరీ ఓటరు జాబితాలో చేరుస్తామన్నారు. కొత్తగా ఓటు నమోదు కోసం 10,130 మంది గడిచిన 41 రోజుల్లో సంప్రదిం చారని వారిలో 5519 మందిని చేర్చినట్లు, 3876 దరఖాస్తులు పెండింగ్లో ఉంచి మిగిలిన 735 తిరస్కరించినట్లు వివరించారు. కొత్తగా మృతుల ఓట్లను తొలగిం చాలని 774 దరఖాస్తులు రాగా వాటిలో 113 పెండింగ్ లో వుంచి పరిశీలిస్తు న్నట్టు తెలిపారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా తదితర తప్పులను సరిదిద్దా లని కోరుతూ 7490 దరఖాస్తులు రాగా వాటిలో 4343 పరిష్కరించామన్నారు. ఈనెల 25న జరిగే ఓటర్ల దినోత్సవం లో పాల్గొనాలని వారిని కోరారు. సమావేశం లో ఎస్.సత్య నారాయణ (వైయస్సార్సీపి), కే.వి.రామరాజు (టిడిపి), దేసెళ్ళ మల్లిబాబు (కాంగ్రెస్), సోమేశ్వరరావు, ఏ.కృష్ణారావు (బి.ఎస్.పి), సురేష్ బాబు సింగ్ (బీజేపీ) సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్ రావు పాల్గొన్నారు.

## నెయ్యిల మన్మధరావు మృతికి సంతాపం తెలిపిన సిపిఐ నేతలు



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** నెయ్యిల మన్మధరావు మృతికి సంతాపం తెలియజేసిన సిపిఐ నరసన్నపేట నియోజకవర్గ సమితి.భారత కమ్యూనిస్టు పార్టీలో సుదీర్ఘకాలంగా వివిధ ప్రజా సంఘాలలో పనిచేసిన నెయ్యిల మన్మధరావు మృతి పట్ల ఈరోజు నరసన్నపేటలో నరసన్నపేట నియోజకవర్గ సమితి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సనపల నరసింహులు మాట్లాడుతూ మన్మధరావు 1979లో ఏఐఎస్ఎఫ్ నుంచి పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేశారు. నరసన్నపేట, కోటబొమ్మాలి మండలాల్లో అనేకమైన భూ పోరాటాలు చేసి, పేదల ఇళ్ల స్థలాల కోసం ఎనలేని పోరాటాలు చేశారని వారు అన్నారు. మన్మధరావు ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాసరావు, సిపిఐ నరసన్నపేట మండల నాయకులు మధుసూదన్ రావు, నారాయణ రావు, వెంకట్రావు, సాంబశివరాజు, భాస్కర్ రావు, సత్యనారాయణ సిపిఐ జలుమూరు మండల నాయకులు ఆదినారాయణ, కర్ణ వీరుడు, రాము, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



# హ్యాపి డ్రైవర్స్ డే..




**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రహదారి భద్రతా మాసోత్సవం సందర్భంగా జనవరి 24వ తేదీ 'డ్రైవర్స్ డే' గా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటివరకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఎంతో మంది ఉన్నత చదువులు చదువుకొని అత్యున్నతస్థాయిలో ఉన్నారు. ప్రతిరోజు మీ గమ్య స్థానాలకి భరోసాగా నిలుస్తూ క్షేమంగా చేరవేస్తు న్నది ఆర్టీసీ డ్రైవర్. ఇందులో భాగంగా 24వ తేదీ బుధవారం నిత్యం బస్సుల్లో ప్రయాణించే విద్యార్థిని, విద్యార్థులు, నిత్యం ప్రయాణించే ఉద్యోగస్తులు, ప్రయాణి కులు, ప్రతి రోజు మీప్రాంతాల నుంచి క్షేమంగా మిమ్మల్ని గమ్యం చేరుస్తున్న, డ్రైవర్ సోదరులకి హ్యాపీ డ్రైవర్స్ డే అని మనస్పూర్తిగా అభినందించండి. మీ అభినందన, మీ ప్రోత్సాహం వారిలో ఒక స్ఫూర్తిని నింపి మీ సేవకి మరింత చేరువ అవడానికి స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది అని తెలియచేశారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని డ్రైవర్ సోదరులను ప్రోత్సహించాలని శ్రీకాకుళం 1,2 వ డిపో మేనేజర్లు తెలియచేశారు.

## పోలింగ్ కేంద్రాల్లో 29వ తేదీ లోగా

# సదుపాయాలు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** వచ్చే సాధారణ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే భవనాలకు చెందిన శాఖల అధికారులు, ఈఆర్వో, ఏఈఆర్వోలతో బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ మాట్లాడారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఫర్నిచర్, పోలింగ్ గదిలోనూ, ఓటర్లు వరుసలో నిలబడే ఆ ప్రాంగణంలోనూ తగిన విధంగా విద్యుత్ సౌకర్యం, లైటింగ్, తాగునీరు, టాయిలెట్స్, దివ్యాంగుల కోసం ర్యాంప్ సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ పనులను 29వ తేదీలోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, వ్యవసాయ, జిల్లా పరిషత్, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, పంచాయతీరాజ్, వివిధ సంక్షేమ శాఖలకు చెందిన భవనాలు ఉన్నందున ఎన్నికల సెక్టార్ ఆఫీసర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులు ఆ భవనాలను తనిఖీ చేసి పనులు పూర్తి అయినట్టు నివేదికను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డీఆర్వో ఎం.గణపతి రావు, ఉప కలెక్టర్లు జయ దేవి, పద్మావతి, వివిధ శాఖల అధికారులు అర్.జయ ప్రకాష్, బి.శాంతి శ్రీ, కే.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులను ఆదుకుంటాం! : గౌతు శిరీష



**పలాస, జనవరి 24, మేజర్‌న్యూస్:** గతంలో గిరిజనులకు ప్రత్యేకమైన గుర్తింపు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అని పలాస నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతు శిరీష పేర్కొన్నారు. హక్కులకొరకు పోరాటం చేస్తూ ర్యాలీ నిర్వహించిన గిరిజనులకు ఆమె సంఘీభావం తెలియజేశారు. ఎన్టీఆర్ హయాంలో గిరిజనులకు ప్రత్యేక ఐటీడీఏ విభాగం సృష్టించారని, దాన్ని చంద్రబాబు మరింత మెరుగు పరచాలని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఐటీడీఏ తరలించారని తెలియజేశారు. గిరిజన గ్రామాల అభివృద్ధి పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో మరల ఐటీడీఏ ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గిరిజనుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు ఈమెతో పాటు రాష్ట్ర కార్యదర్శి బాబురావు, రవిశంకర్, మల్లా శ్రీనివాసరావు, దువ్వాడ సంతోష్, మొదలైనవారు పాల్గొన్నారు.

## నియోజకవర్గ పర్యటనలో జనసేన ఇంచార్జ్

### : బలగ ప్రవీణ్ కుమార్



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ నియోజకవర్గ పర్యటనలలో భాగంగా జనసేన క్రియాశీలక సభ్యులతో సమావేశాలు నిర్వహించి నియోజకవర్గ సమస్యలను తెలుసుకునేందుకు దృష్టి సారించారు. దీనిలో భాగంగా బుధవారం జలుమూరు గ్రామ పంచాయతీ పరిధిలో క్రియాశీలక సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి వారి నుండి వినతిపత్రాన్ని స్వీకరించారు. జనసేన తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడేక ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ పర్యటనలో పార్టీ నాయకులు శ్రీరామమూర్తి, యోగ హరి, తిరుపతిరావు జలుమూరు గ్రామం జన సైనికులు వసంత్, ఆనందరావు, లక్ష్మీపతి, సింహాచలం, కుమార్, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏ ఎస్ డబ్ల్యూఓ అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

## ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న డిమాండ్



**బొబ్బిలి, జనవరి 24, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణంలో ఉన్న అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీస్ లో ఆ అధికారిపై వచ్చిన అవినీతి అక్రమాలపై సంబంధిత జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులసంక్షేమం కొరవడిందని చెప్పారు .సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను పర్యవేక్షించవలసిన అధికారి ఇలా ప్రతినెలఇలా మామూలు వసూలు చేయడం అన్యాయం అన్నారు. ప్రస్తుతం ఏ ఎస్ డబ్ల్యూ గా విధులు నిర్వహిస్తున్న అధికారి స్థానికంగా ఉండకపోవడం వలన ఏదో మొక్కుబడిగా బయట ప్రాంతం నుండి వచ్చి ప్రభుత్వ సమయాన్ని పాటించకుండా తాను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇలా సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్లను బెదిరించి ఇలా ప్రతినెల ఒక్కో హాస్టల్కు 3 వేల రూపాయలు డబ్బులు వసూలు చేయడం దుర్మార్గం అని తెలిపారు .అవినీతిని ప్రశ్నించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమన్నారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ అనే అధికారి ప్రతి హాస్టళ్లకు వెళ్లి విద్యార్థులకు అందుతున్న మెనూను. వారి యొక్క యోగక్షమాలను తెలుసు కొని హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడి రికార్డులు పరిశీలన చేయాలి. అలా చేయకుండా బొబ్బిలి హెడ్ ఆఫీసులో ఉంటూ ఏ ఎస్ డబ్ల్యూ ఓ పరిధిలో ఉన్నటువంటి హాస్టల్ కు సంబంధించిన రికార్డులను తన దగ్గరకు రప్పించుకొని సంతకాలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. అలాగే బొబ్బిలి ఆఫీస్ నందు పనిచేస్తున్న సిబ్బంది ద్వారాఅక్రమాలు జరుగుతున్నాయని. ఈ ఆఫీసులో పనిచేసిన సిబ్బంది ఇక్కడ పనిచేయడం లేదు, వేరేచోట పని చేయవలసిన సిబ్బంది ఇక్కడ పని చేయడం వలన ఇటువంటి అక్రమాలు జరుగుతున్నాయి.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఏదైతే బొబ్బిలి సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆ అధికారిగా పని చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నటువంటి అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన



**బొబ్బిలి, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఈ నెల 26 న బొబ్బిలి ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ వద్ద ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని రైతు సంఘాలు సిఐటియు, ఐఎఫ్టియు, పట్టణ కళాసి సంఘం, ఏఐటీయూసీ కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరచకుండా మోసం చేస్తున్నది. వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ సకల సంపదలను ఆదాని, అంబానీ తదితర కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నది. అందుకు అడ్డుగా ఉన్న చట్టాలను అడ్డగోలుగా మారుస్తున్నది. ప్రశ్నించిన వారిపైన కేసులు, వేధింపులు సాగిస్తున్నది. ప్రజాతంత్ర హక్కులను రాష్ట్ర హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నది. మోడీ పాలనలో ఆదాని, అంబానీలు ప్రపంచ కుబేరులు జాబితాలో చేరగా పేద రైతులు, వ్యవసాయ కార్మికులు అసంఘటితరంగా కార్మికులు అప్పులు పాలై ఈ 10 సంవత్సరాలులో సుమారు 1,50,000 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. బిజెపి రెండోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత 26% ఆత్మహత్యలు పెరిగాయని తెలిపారు. ఈ విధానాలను నిరసిస్తూ జనవరి 26 ఉదయం 10 గంటలకు నిరసనలు తెలపాలని సంయుక్త రైతు సంఘాలు అన్ని ట్రేడ్ యూనియన్లు ఐక్యవేదిక పిలుపునిచ్చాయి. మన ప్రాంతంలో రైతులు వ్యవసాయ కార్మికులు కార్మిక సంఘాలు ప్రజలు నిరసన లో పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నాము. ఈ ప్రెస్ మీట్ లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు మెరిగాని గోపాలం, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ సెక్రెటరీ మునకాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పొట్నూరు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**బొబ్బిలి, జనవరి 24, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా బొబ్బి లి ప్రజా పిత బ్రహ్మా కుమారీస్ ఈశ్వరి య విశ్వ విద్యాలయం సంస్థ కేంద్ర ఇంఛార్జి శ్రీ బి . కె . రాజేశ్వరి అక్కయ్య జాతీయ బాలిక దినోత్సవం బుధవారం శ్రీ వేణుగోపాల మునిసిపల్ హై స్కూల్, గొల్లపల్లి, బొబ్బిలి, మరియు శ్రీ చైతన్య నికేతన్ బొబ్బిలి ప్రాంగణము లో బాలికలను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగాన్ని వివరించారు. బాలికలు తమను తాము మరియు వారి ఆత్మ రక్షణను కాపాడుకునే విధానం, విలువలతో కూడిన విద్య బ్రాహ్మ విద్య అని మరియు భారతీయ సాంప్రదాయ సంస్కృతులను పోసించుకొని. ఆచరిస్తూ ఆదర్శాన్ని సమాజానికి అందించాలని మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్దలను గౌరవించాలని వారి ఆశీస్సు లు ఆశీర్వచనాలు తీసుకోవాలని వర్ణించారు. సాధించాలి ఈ విషయములను చెపుతూ ఆత్మ, పరమాత్మ విషయాలను పటం ద్వారా వర్ణించి బాలికలను. చైతన్య వంతులుగా తయారు అవ్వడాని కి ఒకే ఒక్క మార్గం ఉంది అని, ఆ మార్గమే లిరాజ యోగముల. రాజయోగం నేర్చు కొని మన ఆత్మ కు పరమాత్మ నుంచి ఛార్జ్ చేసుకొని శక్తి పొంద వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో హాజరైన బ్రహ్మ కుమార్, కుమారిస్, టీచర్స్ స్టాఫ్ ,పాల్గొని జయ ప్రదం చేశారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



శృంగవరపుకోట, రోడ్డు భద్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని డిపో మేనేజర్ కె రమేష్ అన్నారు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆర్టిసి డ్రైవర్లు, కండక్టర్లు మరియు సిబ్బందితో బుధవారం నిర్వహించిన ర్యాలీలో డిపో మేనేజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం హ్యాపీ డ్రైవర్స్ డే కార్యక్రమంలో భాగంగా బుధవారం డ్రైవర్లకు పూలు చాక్లెట్లు పెంచడం జరిగిందని, అదేవిధంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్రమశిక్షణ కొరకు ప్రత్యేక ట్రైనింగ్ ఇవ్వబడుతుందని, ప్రతిరోజు ఉదయం జరిగే గేట్ మీటింగ్ ద్వారా రోడ్డు భద్రత గురించి వివరించడం జరుగుతుందని అన్నారు అనంతరం ఆర్టిసి డిపో నుంచి దేవి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా - ఇది అందరి ఆట

## బొబ్బిలి నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, జనవరి 24, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమనికి శ్రీకారం చుట్టారని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బుధవారం ఉదయం బొబ్బిలి పట్టణంలో గల గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించిన బొబ్బిలి నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, ఎంపిపి శంభంగి లక్ష్మీ, ఎమ్మెల్యే సోదరు డు శంబంగి వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి. మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, ఎంపీడీఓ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

## - సిద్ధం నినాదంతో 27వ తేదీన భీమిలిలో సీఎం జగన్ - బొబ్బిలి పురపాలక సంఘం,వైసీపీ నాయకులు, కార్యకర్తలుతో సమావేశం : ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, జనవరి 24, మేజర్‌న్యూస్:** బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బొబ్బిలి పురపాలక సంఘం సంబంధించిన పార్టీ కార్యాలయంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజా ప్రతినిధులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఉత్తరాంధ్ర జిల్లాలో గల 34 నియోజకవర్గాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో ఎన్నికలకు సిద్ధం అనే నినాదంతో సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభకు బొబ్బిలి నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ అంతా పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, వైస్ చైర్మన్ చెలికాని మురళి, గొలగాని రమాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, జెసిఎస్ కన్వీనర్ విశ్వేశ్వర రావు,బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, విద్యాసంస్థలు అధినేత తూముల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా దన్నాన



**చీపురుపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అనుబంధ విభా గం అయిన బీసీ సెల్ కమిటీలో చీపురుపల్లి మండలానికి చెందిన వ్యక్తికి అవకా శం దక్కింది. రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా దన్నాన రామ చంద్రు డు నియమితులయ్యారు. ఈయన గతంలో ఆర్ ఈ సీ ఎస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. టిడిపి అధినేత రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినందుకు ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

సూర్య విజయనగరం

## నేడు బొబ్బిలి నియోజకవర్గంలో వైసీపీని

# వీడి తెలుగుదేశం పార్టీలో చేరిక



**బొబ్బిలి, జనవరి 24, మేజర్‌న్యూస్:** తెర్లాం మండలం చీకటిపేట గ్రామంలో గల వైసిపికి చెందిన వారు సుమారు 20 కుటుంబాలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బేబినాయన సమక్షంలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని వీ డి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెర్లాం మండలంనకు సంబంధించి మండల ముఖ్య నాయకులు కూడా పాల్గొనడం జరిగింది. పార్టీలోకి చేరిన వారిలో చీకటి తిరుపతినాయుడు, భాస్కరరావు, దాలినాయుడు, సింహాచలం, శంకరరావు, సింహాచలం అప్పలనాయుడు, సింహాచలం, సింహచలం తదితరులు ఉన్నారు.

## పౌరుషాగ్నికి ప్రతీకగా నిలిచిన

# బొబ్బిలి యుద్ధానికి 2067 ఏళ్ళు



**బొబ్బిలి, జనవరి 24, మేజర్‌న్యూస్:** నాడు విజయనగరం గజపతి రాజులకు, బొబ్బిలి రాజులకు మధ్య హోరా హోరాగా జరిగిన యుద్ధ చరిత్ర నేటికీ ఆ విషాదఛాయలు, యుద్ధవీరుల త్యాగాలు స్మరించుకుంటూ ఏటా జనవరి 24న కోటలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తెలుగు నేలపై ఎన్నో యుద్ధాలు జరిగాయి. అయినప్పటికీ చరిత్రలో బొబ్బిలి యుద్ధానికి ప్రత్యేక స్థానం ఉంది. పౌరుషాగ్నికి ప్రతీకగా నిలుస్తుంది. బొబ్బిలి యుద్ధం వీరపరాక్రమం, వెన్నుపో టు, పగ, ప్రతీకారానికి ప్రతీక అయిన బొబ్బిలి యుద్ధం ఒకరోజుతో ముగియడం విశేషం. 1757 జనవరి 24న జరిగిన ఈ యుద్ధానికి నేటితో 267 ఏళ్లు పూర్తయ్యా యి. ఈ చారిత్రిక బొబ్బిలి యుద్ధం జరిగి రెండున్నర శతాబ్దాలు దాటుతున్న ఆ యు ద్ధ గాంధీ తెలుగు నోట ఎక్కడ ఒకచోట వినిపిస్తూనే ఉంటుంది. బొబ్బిలి యుద్ధం జరిగిన చోట, బొబ్బిలి కోటలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాట్లు చేశారు. ఈ సంద ర్భంగా బొబ్బిలి యుద్ధ స్తూపం వద్ద యుద్ధ వీరులకు బొబ్బిలి యువరాజా బేబినా యన ఘనం గా నివాళులర్పించారు. బొబ్బిలి రాజవంశీలు నాడు యుద్ధంలో వాడిన కత్తులు,బిల్లేలు, కవచాలు, తుపాకుల్లాంటి అన్నింటిని బొబ్బిలి కోటలో సందర్శనకు ఏర్పాటు చేశారు. సింహాసనం సహా అనేక వస్తువులతో కలిపి మ్యూజియముగా ఉంచి వారసత్వ సంపదను సంరక్షిస్తున్నారు. అనంతరం యువరాజా బేబినాయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

సూర్య పార్వతీపురం

# బాలికలను ప్రోత్సహించాలి

## డి.ఎం.ఓ



**పార్వతీపురం రూరల్, జనవరి 24, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల అభ్యుదయ కోసం కట్టుబడి ఉన్నాయని, దానిని ప్రతి తల్లిదండ్రులు గమనించి బాలికలకు ప్రోత్సాహం అందించాలని జిల్లా మలేరియా అధికారి టి జగన్మోహన్ రావు అన్నారు. ప్రతిభ చూపిన బాలికలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వైద్యారోగ్యశాఖ వారు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని బాలికల ఆరోగ్యం,ఎదుగుదల తదితర అంశాలపై ప్రసంగించారు. సామాజిక పురోగతికి, అభివృద్ధికి అన్ని రంగాల్లో ఆడపిల్లల ప్రాధాన్యత చాలా ఆవశ్యకమని ముఖ్యంగా వారి సంరక్షణ, ఆరోగ్యం, విద్య, హక్కులు, సామాజిక ఎదుగుదల ప్రధానమైనవని వాటి సాధికారిత కొరకు ప్రతీ ఒక్కరూ తోడ్పడాలన్నారు. ఆడ,మగ లింగ నిష్పత్తి అన్ని ప్రాంతాల్లో సమానంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని,ఇందుకు గాను గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషిద్ధ చట్టం ను 1994 లో ప్రభుత్వం అమల్లోకి తీసుకు వచ్చిందని, ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసే దిశగా తదితర శాఖల సమన్వయంతో వైద్యారోగ్య శాఖ కృషి చేస్తుందని అన్నారు. ఆడ పిల్లల ఆరోగ్యం దృష్ట్యా ముఖ్యంగా కిశోర బాలికల్లో రక్త హీనత నివారణకు వైద్యారోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన బాలికలకు ఆయన అభినందనల్ను తెలిపార. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వరప్రసాద్, ఆరోగ్య శాఖ డెమోలు వి.సన్యాసిరావు, వై.యోగీశ్వరరెడ్డి,సూపర్ వైజర్ పుష్ప,వైద్య సిబ్బంది,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారులు కీలకం



**పార్వతీపురం, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రక్రియలో సెక్టారు అధికారుల విధులు కీలకమని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు తెలిపారు. బుధవారం కలెక్ట రు కార్యాలయ సమావేశ మందిరంలో సెక్టారు అధికారులు శిక్షణా కార్యక్ర మం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు మాట్లాడుతూ సెక్టారు అధికారులు ఎన్నికల ప్రక్రియలో కీలకంగా వ్యవహరిస్తారని, వారు చేయ వలసిన విధుల గురించి పూర్తి అవగాహన కలిగిఉండాలని తెలిపారు. శిక్షణా సమయంలోనే సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులలో నిర్లక్షం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఎన్నికల కమిషను నియమ, నిబంధనలను పూర్తిగా పాటించాలని తెలిపారు. పోలింగు కేంద్రాలలో కరెంటు, మరుగుదొడ్లు, నీరు, ర్యాంపు నిర్మాణం తదితర మౌలిక సదుపాయలు గూర్చి ముం దుగా తనిఖీ చేసుకోవాలని, ప్రతి పోలింగు కేంద్రంలోను మౌలిక సదుపాయాలు ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. లోక్ సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నందున సిబ్బంది జాగరూకతతో వ్యవహరించాలని తెలిపారు. ఓటింగు యంత్రాలు పనితీరు, ఎన్నికల సమయంలో సాంకేతిక సమ స్యలు గల పరికరాలు మార్పు చేయుటకు గల నిబంధనలు, ఓటింగు ప్రక్రియ, పోలిం గు మెటీరియల్ పంపిణీ, పోలింగు అనంతరం మెటీరియల్ తిరిగి తీసుకొ నేటప్పుడు పాటించవలసిన నిబంధనలు గూర్చి పూర్తి శిక్షణ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, కె.కె.ఆర్.సి. ఎస్.డి.సి. జి.కేశవనాయుడు, సెక్టారు అధికారులు పాల్గొన్నారు.

# పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలి

## దుమ పిడి రామచంద్ర రావు



**పార్వతీపురం రూరల్, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకానికి సంబంధించి యుక్త ప్రాతిపదికన పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని వేత న్దారులకు అవసరమైన పనుల జాబితాను సిద్ధంగా ఉంచాలని జిల్లా పిడి కే రామ చంద్రరావు అన్నారు. పార్వతీపురం, వీరఘట్టం క్లస్టర్ ఫైవ్ లో గల ఏపీఓల కు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. ప్రధా నంగా వేతనదారులకు సంబంధించి ట్రెంటీలు అభివృద్ధి పనులు నీటి గుంట లు ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ప్రతి ఒక్కరికి పని చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. అలాగే వేతనాలు చెల్లింపులు కూడా జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు ఏం బుక్ లను సిద్ధం చేసుకోవాలని ముఖ్యం గా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ సమావేశానికి సీతంపేట ఏపీడి శ్రీహరితోపాటు రెండు క్లస్టర్లకు చెందిన ఏపీవోలు టీఏలు ఈసీలు పాల్గొన్నారు.

## నాటుసారా ప్యాకెట్లు తరలిస్తున్న

# ఇద్దరు మహిళలు అరెస్ట్



**పాచిపెంట, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఒడిస్సా రాష్ట్రం నుండి అక్రమంగా నాటు సారా ప్యాకెట్లను తరలిస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మహిళలను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ ఐ పి నారాయణరావు విలేకరులకు తెలియజేశారు. పోలీసుల వివరాలు ప్రకారం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు గల పి.కొనవలస చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా బుధవారం ఉదయం 11 గంటల సమయంలో దుర్గా దేవి గుడి వద్ద ఒడిస్సా రాష్ట్రానికి చెందిన లావుడి గ్రామం వినతి హంతల్, బొర బుర సమీరా అను ఇద్దరు మహిళలు వద్ద వెయ్యి నాటు సారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాటు సారా ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసి రిమైండ్ కి తరలిస్తున్నట్లు ఎస్సై పి నారాయణరావు తెలిపారు.

# బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం

## సిడిపివో బొత్స అనంతలక్ష్మి



**పాచిపెంట, జనవరి 24, మేజర్‌న్యూస్:** బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అని ఐసిడిఎస్ సిడిపివో బొత్స అనంతలక్ష్మి అన్నారు. మండలకేంద్రంలో స్థానిక ఎపి ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద బుధవారం జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి మాట్లాడుతూ బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గిరిజన విద్యార్థినులతో మానవహారం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు మరియు బాలికలు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

## సీఐ జీడి బాబు, సిడిపిఓ బి సత్యవతి, పూర్తి మహిళా మండల డైరెక్టర్ బలగ రాధ



**సాలూరు, జనవరి 24, మేజర్‌న్యూస్:** బాలికలు అన్ని రంగాలలో రాణించాలని మరిన్ని ఉన్నత శిఖరాలను అధిగమించాలని సాలూరు పట్టణ సీఐ జి డి బాబు సూచించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సాలూరు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు అధికారి బి సత్యవతి, స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ ఆధ్వర్యంలో బుధవారం రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులతో సాలూరు పట్టణ మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాలూరు పట్టణ సీఐ జి డి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ జిడి బాబు మాట్లాడుతూ బాలికలు విద్యారంగంలో నైపుణ్యత పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిగమించవచ్చని తెలిపారు. బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యత సంపాదించుకోవాలని కోరారు. అలాగే సమాజంలో జరుగుతున్న బాలికలపై అక్రమ దాడులను, లైంగిక వేధింపులను దృష్టిలో పెట్టుకుని ఆత్మ ధైర్యంతో మెలగాలని బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. ఐసిడిఎస్ సిడిపిఓ బి సత్యవతి, స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ లు జాతీయ బాలికల దినోత్సవం ఉద్దేశించి నేటి బాలికలకు తగు సూచనలు తెలిపారు. ఈ ర్యాలీ లో సాలూరు పట్టణ ఎస్సై, సాలూరు మండల విద్యాశాఖ అధికారి, పోలీస్ సిబ్బంది, అంగన్వాడిలు, బాలికలు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్ మందు పిచికారి



**పాచిపెంట, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పాచిపెంటలో టిడిపి మండల అధ్యక్షులు మరియు గ్రామ పంచాయితి సర్పంచ్ ప్రతినిధి పిన్నింటీ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో బుధవారం దోమల నివారణకు ఫ్యాగింగ్ దో మల మందును పిచికారి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రా మంలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి అని, వాటి వలన గ్రామ ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు అని అన్నారు. కావున గ్రామ ప్రజలు సురక్షితంగా వుండడం కోసం దోమల నివారణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టడం జరు గుతుంది అని అన్నారు. అలాగే గ్రామంలో వైద్య సిబ్బంది కూడా పర్యటించాలని కోరారు. ఆశా వర్కర్లు మరియు సి హెచ్ డబ్ల్యూ ఓ లకు కూడా ఇచ్చారు.

## రిపబ్లిక్ డేని జరుపుకుంటున్న క్రోమా

విశాఖపట్నం: భారతదేశ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని, టాటా గ్రూప్ నుండి భారతదేశపు మొట్టమొదటి మరియు విశ్వసనీయమైన ఓమ్ని-ఛానల్ ఎల క్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా, దాని అత్యంత సరసమైన మరియు ఆకర్షణీయమైన రిపబ్లిక్ డే సేల్‌ను సగర్వంగా ప్రకటించింది. జనవరి 20 నుండి జనవరి 28, 2024 వరకు జరిగే ఈ వారం రోజుల అమ్మకాలు , క్రోమా యొక్క విస్తృత స్థాయి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను సరసమైన ధరలో అందించాలనే దాని నిబద్ధతను వెల్లడి చేస్తుంది. టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్, మొబైల్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, గీజర్, మైక్రో ఓవెన్, ఎయిర్ ఫ్రైయర్, మిక్సర్ గ్రైండర్లు మరియు క్రోమా బ్రాండెడ్ ఉత్పత్తులు , యాపిల్ వంటి ఇతర ప్రముఖ బ్రాండ్‌ల నుండి ఫిలిప్స్ , ఎల్ జి , శాంసంగ్ , రెడీమి , డైకిన్ , ఫాబెర్ , ఐఎఫ్ బి మొదలైన వాటిపై మరిన్ని అద్భుతమైన డీల్‌లు మరియు ఆఫర్‌లను క్రోమా అందిస్తుంది. రూ. 999తో ప్రారంభమయ్యే ఈఎంఐ తో కొనుగోళ్లను మరింత సరసమైనదిగా చేయండి. ఏదైనా పాత ఎలక్ట్రానిక్స్‌ని మార్చుకోండి మరియు రూ. 5,000 వరకు ప్రయోజనాలను పొందండి. ఎంచుకున్న బ్యాంక్ ఆఫర్‌లపై అదనంగా 10 శాతం తగ్గింపును పొందండి. క్రోమా యొక్క టాప్-బ్రాండ్ ఎలక్ట్రానిక్స్ ఎంపిక ప్రతి ఒక్కరికీ ఖచ్చితంగా ఉంటుంది.

### రాష్ట్ర పర్యాటక శాఖలో ఆస్తులు ప్రైవేటు పరం పేరిట భారీ స్కాం

### మంత్రి రోజా పర్యవేక్షణలో భారీ స్కాం. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్




**విశాఖపట్టణం, జనవరి 24, మేజర్‌న్యూస్:**-రాష్ట్రం ఎన్నికలకు సమాయత్తం అవుతున్న దశలో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలోని పర్యాటక స్థలాలు అన్నింటిని ప్రైవేట్ పరం చేసే భారీ కుంభకోణానికి తెరలేపారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా ఒత్తిడితో వైయస్సార్ కాంగ్రెస్ పెద్దలకు బంగారు బాతు గుడ్డు లాంటి వెయ్యి కోట్ల రూపాయల విలువైన హోటళ్లు , రిసార్ట్ లు, బీచ్ ఫ్రంట్ లను కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం ప్రారంభమైంది. ఎన్నో దశాబ్దాలుగా పర్యాటక శాఖకు ఏటా వందల కోట్ల ఆదాయం ఇస్తూ వస్తున్న ఈ ఆస్తులను 20 కోట్ల కు కేవలం మూడు రోజుల వ్యవధిలో తమ వారికి కట్టపట్టేందుకు పర్యాటకశాఖ తో షార్ట్ టెండర్ నోటీస్ ఇప్పించారు. కేవలం మూడు రోజుల్లో ఈ పర్యాటక ఆస్తులను అంచనా వేసి దక్కించుకోవడం కొత్త వారి వల్ల సాధ్యం కాదు.ముందుగా నిర్ణయించిన వ్యక్తులకు మంత్రి ఇష్ట ప్రకారం కట్టపెట్టేందుకు పర్యాటకశాఖ ప్రయత్నం చేస్తుంది. ఇందుకోసం గిరిజన చట్టాలను, కోస్తా నియంత్రణ మండలి చట్టాలను ఉల్లంఘించి మరీ నోటిఫికేషన్ విడుదల చేశారు.రాష్ట్ర పర్యాటక శాఖకు బంగారు బాతు గుడ్డు లాంటి విశాఖపట్నం యాత్రినివాస్, విశాఖ మన్యం లోని తైడా జంగిల్ ఫారెస్ట్, బుర్ర గుహలకు సమీపంలోని అనంతగిరి రిసార్ట్స్, ఆంధ్ర ఊటీగా పేరుమీద అరకు వ్యాలీ రిసార్ట్ , మయూరి రిసార్ట్స్, లంబసింగిలో కొత్తగా కట్టిన రిసార్ట్స్, విజయవాడలో అత్యంత ఆకర్షణీయమైన మయూరి రిసార్ట్స్, చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి రిసార్ట్, కర్నూలు, నెల్లూరు, కడప అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని పర్యాటకశాఖ ఆస్తులు అన్నింటిని కేవలం సంవత్సరానికి 20 కోట్ల రూపాయల ఆదాయం కోసం పర్యాటకశాఖ షార్ట్ టెండర్ పిలిచింది. విచిత్రంగా వీటిపై ఇప్పటికే 100 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం, 50 కోట్ల లాభం వస్తుంది. 1100 మందికి పైగా ఉద్యోగులు వీటి ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. వీరి పొట్ట కొట్టి ఈ ఆస్తులను వైఎస్సార్ కాంగ్రెస్ పెద్దల పరం చేసేందుకు మంత్రి రోజా ప్రయత్నించడం, అధికారులు నిబంధనలకు విరుద్ధం, పర్యాటక శాఖ కు నష్టం అని తెలిసినా ముందు కు వెళ్ళడం నిజంగా దురదృష్టకరం.నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలుపడుతున్న సమయంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోకూడదు అనేది ఎన్నికల నిబంధనావళి.ఈ ఆస్తులపై ప్రభుత్వం 180 కోట్ల రూపాయల రుణాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే తీసుకొచ్చింది. ఇన్ని చేసిన తర్వాత అకస్మాత్తుగా వీటిని ప్రైవేటుపరం చేయటమంటే కచ్చితంగా వీటిని కొల్లగొట్టేయటమే. ఒక ఋషికొండ కోసమే 550 కోట్ల రూపాయలకు నీళ్ల ప్రాయం గా ఖర్చు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరానికి కేవలం 20 కోట్ల ఆదాయం పేరిట ప్రైవేటు వ్యక్తులకు వెయ్యి కోట్ల రూపాయలు ఆస్తులను అపపగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రిటైర్డ్ ఐ పీ ఎస్ అధికారి సి. ఆంజనేయ రెడ్డి లాంటి నిజాయితీపరులైన అధికారులు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖను దేశంలోనే అత్యున్నతమైనదిగా తీర్చిదిద్దగా, రోజా వంటి అవినీతిపరులైన మంత్రులు దానిని పూర్తిగా లంచాల కోసం అమ్మివేస్తున్నారు. ఆర్థిక అక్రమాలు చిరునామా అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వాటిని ప్రోత్సహిస్తున్నారు . ఈ చర్యల ద్వారా గిరిజన చట్టాలను నిబంధనలో ఉల్లంఘిస్తున్నారు.

**గిరిజన ప్రాంతాల్లో పర్యాటక ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం 1/ 70 నిబంధనలకు విరుద్ధం**

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖకు గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ ఆస్తులున్నాయి. ప్రైవేట్ వ్యక్తులు ఇక్కడ హోటళ్లు , రిసార్ట్ లు నిర్మించకూడదని నిబంధన ఉన్నందున ప్రభుత్వ సంస్థ పేరుతో రాష్ట్ర పర్యాటక శాఖ హోటల్లను నిర్మించింది. ఇప్పుడు వీటిని ప్రైవేట్ వ్యక్తుల పరం చేయటం 1/70 చట్టానికి విరుద్ధం."నా ఎస్సీలు నా ఎస్టీలు"అని పదే పదే గొంతు చించుకొనే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు ఇది విరుద్ధం. పర్యాటక శాఖకు గిరిజన ప్రాంతాల్లో ఆస్తులను నిర్వహించే సామర్థ్యం లేకపోతే గిరిజన సంస్థలకు, సంఘాలకు లేదా ట్రై కార్ కు వీటిని అప్పగించాలి. అందుకు విరుద్ధంగా ప్రైవేట్ పెత్తందారులకు కట్టబెడితే రాష్ట్ర పర్యాటక శాఖ గిరిజన చట్టాలు ఉల్లంఘించినట్లే అవుతుంది.

**సముద్ర తీర ఆస్తుల ప్రైవేటీకరణ సి ఆర్ జెడ్ నిబంధనలకు విరుద్ధం**

గిరిజన ప్రాంతాల తర్వాత పర్యాటక శాఖకు సముద్ర తీరంలో ఎక్కువ ఆస్తులు ఉన్నాయి. ఇక్కడ కూడా ప్రభుత్వ సంస్థ పేరిట పర్యాటకశాఖ కోస్తా నియంత్రణ మండలి నోటిఫికేషన్ పరిధిలో కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖల నుంచి అనుమతులు పొందింది. అనుమతులకు విరుద్ధంగా ఇప్పుడు ప్రైవేటు వ్యక్తుల పరం చేయటం చెల్లదు. గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పుల మేరకు సి ఆర్ జెడ్ పరిధిలోని ప్రైవేట్ ఆస్తులను గతంలో తొలగించారు. ఈ వాస్తవాలను గ్రహించకుండా వీటిని ప్రైవేట్ పరం చేసేందుకు అధికారులు టెండర్ల పిలవడం విరుద్ధం.నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడతుండగా మూడు రోజుల షార్ట్ టెండర్ పేరిట 1000 కోట్ల ఆస్తులు కట్టబెట్టటమా? నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలవడనుండగా దశాబ్దాలుగా రాష్ట్ర పర్యాటక శాఖ చేతిలో ఉన్న 1000 కోట్లకు పైగా ఆస్తులను మూడు రోజుల వ్యవధిలో షార్ట్ టెండర్ నోటీస్ పేరిట ప్రైవేటు పరం చేయనుండడం పలు అనుమానాలకు ఆస్కారం ఇస్తుంది. ముందుగానే ఎంపిక చేసుకున్న కొందరికి పర్యాటకశాఖ ఆస్తులను ధారాదత్తం చేసేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా ఒత్తిడితో ఈ నోటీసు వెలుబడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజంగా ప్రభుత్వానికి పర్యాటకశాఖ ఆస్తులను ప్రైవేటుపరం చేసే ఉద్దేశం ఉంటే నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల పాటు ఎందుకు మౌనంగా వున్నారో అధికారులే చెప్పాలి. ఎన్నికల ముందు హడావుడి నిర్ణయాలను గతంలో కోర్టులు తప్పుపట్టాయి . ఈ వాస్తవాన్ని గ్రహించి ఈ షార్ట్ టెండర్ ను రద్దుచేసి ప్రభుత్వ పరంగానే పర్యాటకశాఖ ఆస్తులను కొనసాగించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయించడం మినహా మరో మార్గం లేదని స్పష్టం చేస్తున్నాం.

**100 మంది ఉద్యోగులను ఏం చేస్తారు?**

రాష్ట్ర ప్రభుత్వ అహంకారపూరిత పెత్తందారీ నిర్ణయాల కారణంగా ఇప్పటికే వేలాది మంది కాంట్రాక్టు ఉద్యోగులు రోడ్డున పడ్డారు. తాజాగా పర్యాటక శాఖ నిర్ణయం కారణంగా ఎన్నో దశాబ్దాలుగా పర్యాటకశాఖ హోటల్లో, రిసార్ట్స్ లో పనిచేస్తున్న 1100 మందిక్తి ప్రశ్నార్థకం కానుంది. ఈ ఉద్యోగులను ప్రభుత్వం తన ప్రైవేటీకరణ ప్రయత్నాలతో తొలగించే ప్రయత్నాలు ప్రారంభించింది. ఎన్నికల సమయంలో బుర్ర వున్న ఏ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకోదు. పర్యాటకశాఖ ఆస్తుల ప్రైవేటుపరం వ్యవహారం ముఖ్యమంత్రికి తెలిసే జరిగిందా? లేదా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికలకు సిద్ధంగా వున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకొని రాష్ట్ర పర్యాటక ఆస్తులు ప్రైవేటుపరం చేసే టెండర్ ను ఉపసంహరించి ఉద్యోగులను ప్రభుత్వ పరంగాఈ కార్యక్రమం లో చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త పి వి స్ న్ రాజు, రూప పాల్గొన్నారు

# ఆడపిల్లలకు చదువుతో పాటు భద్రత ముఖ్యం

### రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు




**విజయనగరంబ్యూరో, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆడపిల్లలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా వ్యవరించే వారి కోసం తల్లి దండ్రులకు తెలియజేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. చదువు తో పాటు ఆడపిల్లల భద్రత కూడా ముఖ్యమని పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియం లో బుధవారం జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న కేసలి అప్పారావు మాట్లాడుతూ ఆడపిల్లలు జీవితం లో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దానిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. విద్య తో పాటు నైతిక విలువలు పాటించాలని, తల్లి దండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుకునే వయసు లో సెల్ ఫోన్ వినియోగం అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల స్థాయి లో అన్ని వసతులను కల్పిస్తూ విద్యను అందిస్తోందని, ఈ అవకాశాలను బాలికలంతా సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఆడ పిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, సేఫ్ గా ఉండ డానికి తగు జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు.మహిళల, బాలల పరిరక్షణ కమిటీ ఛైర్పర్సన్ డా. హిమ బిందు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టా లని, చదువుకునే వయసు లో పెళ్లి ప్రస్తావన మంచిది కాదని అన్నారు. ఆడపిల్లకు తనపై తనకు నియంత్రణ లేని నాడు ఎన్ని చట్టాలుఉండదని అన్నారు. 20 ఏళ్ళ లోపల గర్భం ధరిస్తే కలిగే దుష్పరిణామాల గురించి అవగా హన చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో బాలికల సంక్షేమం కోసం జాతీయ బాలికల దినోత్సవం పోస్టర్ ను ఆవిష్కరిం చారు. జి.సి.డి.ఓ , డిప్యూటీ డి.ఈ.ఓ , ఐ.సి.డి.ఎస్ పి.డి శాంత కుమారి, స్వచంద సంస్థల ప్రతినిధులు, సి.డి. పి.ఓ లు , చదలవాడ ప్రసాద రావు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనం తరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్ధినులకు బహుమతులను అందజేశారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా సచివాలయాలు ప్రారంభం



**గరుగుబిల్లి,జనవరి24,మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని పలు గ్రామా పంచాయతీల్లో నిర్మాణాలు పూర్తయిన గ్రామ సచివాలయాలను,రైతుభరో సా కేంద్రాల భవనాలను గురువారం మాజీఉపముఖ్య మంత్రి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి ప్రారంభించను న్నారని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు వెల్లడించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలపరిది లోని సంతోషపురం గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటలకు రైతుభరోసా కేంద్రము,గ్రామ సచివాలయ భవనమును ప్రారంభించనున్నారని తెలిపా రు. పెద్దూరుగ్రామంలో నాలుగు గంటలకు రైతుభరోసా కేంద్రము ను ప్రారంభించనున్నారని చెప్పారు.ఉద్దవోలు గ్రామంలో గ్రామ సచివాలయ భవనము తోపాటు రైతుభరోసాకేంద్రం ఆరోగ్య ఉపకేంద్రభవనమును ఐదుగంటలకు ప్రారంభించడం జరుగుతుంద న్నారు.ఈమేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలపరిధిలోని నాయకు లు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఎంపీపీ రామా రావు,జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు లు కోరారు.

## నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో పాల్గొన్న టీములు



**గరుగుబిల్లి, జనవరి24, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రఆటల పోటీల్లో భాగంగాకురుపాం నియోజ కవర్గ స్థాయిలో బుధవారం జరిగిన ఆటలపోటీల్లో మండలంనుండి పలుటీములు పాల్గొన్నాయి.నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల ప్రారంభోత్సవ కార్య క్రమంలో మండలపరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడిజిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనా యుడులు పాల్గొన్నారు. మండలస్థాయిలో నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలుగా నిలిచిన టీములు నియోజకవర్గంస్థాయిలో నిర్వ హించిన ఆటల పోటీల్లోపాల్గొన్నారు. ఈమేరకు బ్యాట్మెంటన్, కోకో, కబడ్డీ వాలీబాల్ పోటీల్లో మండలంనుండి పలుటీములు పాల్గొన్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తెలిపారు.క్రికెట్ పోటీలకు సంబంధించి ఈనెల27జరగనున్న ఆటల పోటీల్లో మండలటీము పాల్గొనడం జరుగుతుందని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది గులిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# పలు గ్రామాల్లో కులగణన సర్వే

### గొట్టివలస,పెద్దూరు, ఉల్లి భతదితర గ్రామాల్లోసర్వే

**గరుగుబిల్లి, జనవరి24, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామసచివాలయాల పరిధిలో కులగనన సర్వే చురుగ్గా జరుగుతోంది. ఈ మేరకు గొట్టివలస గ్రామపం చాయతీలో గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కర రావు,ఉల్లిభద్ర గ్రామంలో గ్రామపం చాయతీకార్యదర్శి ఉప్పల పెదకోటేశ్వరరావు, పెద్దూరు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బిడ్డిక సుభద్రల ఆధ్వర్యంలో కులగ ణన కార్యక్ర మమును నిర్వహి స్తున్నారు. కులగనన ప్రక్రియను మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయంసిబ్బంది బి రవిరాంప్ర సాద్,ఎన్ కులశేఖర్ లు పరిశీ లించారు.అదేవిధంగా మండల పరిధిలోని అన్నిగ్రామ సచివాలయాలపరిధిలోని ఆయా గ్రామాలలో కులగణన కార్యక్రమమును ఉన్నతాధికా రులు నిర్దేశించిన సమయం లోగా పూర్తిచేసేందుకు చర్యలుచేపట్టడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తెలి పారు.ఈకార్యక్రమంలో గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ముడిలిశంకర రావు,మరాపు నాగభూషణ రావు,తదితరులు పాల్గొ న్నారు.



# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**గరుగుబిల్లి, జనవరి24, మేజర్ న్యూస్:** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించా రు.మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో

### ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంసిబ్బం ది, అంగన్వాడి వర్కర్లు జాతీ యబాలికల దినోత్సవం ప్రాము ఖ్యతను వివరిస్తూర్యాలీ నిర్వ హించారు.ఈసందర్భంగా జరిగినసమావేశంలో గరుగు బిల్లి ప్రాథమికఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కెకెసాగర్ వర్మ మాట్లాడుతూ బాలల హక్కులు,మరియుచట్టాలు యొక్క ప్రాముఖ్యతను వివరిం చారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్ లక్ష్మి మాట్లాడుతూ ఆడ పిల్లల హక్కులుమరియు స్త్రీవిద్య,ఆరోగ్యం,పోషకా హారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి జాతీయ బాలికలదినోత్సవం జరపడం జరుగుతుంద న్నారు.బేటీ బచావో బేటీ పడావో,ఆడపిల్లను రక్షించువం టి భారత ప్రభుత్వ వివిధ ప్రచారాలు,కార్యక్రమాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది చింతాడ ఉదయకుమారి, అంగన్వాడీ వర్కర్లు ఎం సావిత్రి,పి కృష్ణవేణి,ఆర్ పద్మ, సిహెచ్ అరుణ,ఎం స్వాతి, పాల్గొన్నారు.

## నగరంలో నేడు జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**విజయనగరం బ్యూరోజనవరి 24,మేజర్‌న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత తెలిపారు. అయోధ్య మైదానం, గురజాడ కళాభారతిలో ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలు ఉదయం 9.30 గంటల నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అయోధ్య మైదానం నుంచి పాఠశాల విద్యార్థులతో మానవహారం, నేను ఓటు వేస్తాను అనే ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన, ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన శకటం ఆవిష్కరణ వుంటాయన్నారు. అయోధ్య మైదానం నుంచి గురజాడ కళాభారతి వరకు పులివేషాలు, బుట్టబొమ్మలు, కర్రసాము, తప్పెటగుళ్ళు వంటి సాంస్కృతిక బృందాలతో ఒక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు.ఉదయం 10.30 గంటల నుంచి గురజాడ కళాభారతిలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి అవార్డులు, ప్రశంసాపత్రాల బహూకరణ, అతిథుల సందేశాలు వుంటాయన్నారు. ఓటర్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా కోట చుట్టూ మహిళలతో మానవహారం కూడా ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. నగర ప్రజలందరినీ యీ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. జిల్లా జడ్జి బి.సాయి కళ్యాణ చక్రవర్తి యీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్టు తెలిపారు.

## ఎస్.టి.కమిషన్ ఛైర్మన్ తల్లి మృతి

**విజయనగరం,బ్యూరో జనవరి 24,మేజర్‌న్యూస్:**రాష్ట్ర ఎస్.టి.కమిషన్ ఛైర్మన్ డా.డి.వి.జి.శంకరరావు తల్లి శ్రీమతి డి.మంగమ్మ(80) బుధవారం సాయంత్రం విజయనగరంలో మృతి చెందారు. అనారోగ్యంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చిన ఆమె మధ్యాహ్నం 4.30 గంటల సమయంలో మృతి చెందినట్టు ఎస్.టి.కమిషన్ క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. ఆమె మృతదేహాన్ని నగరంలోని కామాక్షి నగర్‌లో వున్న ఎస్.టి.కమిషన్ ఛైర్మన్ డా.డివిజి శంకరరావు నివాసంలో వుంచారు. గురువారం ఉదయం నగరంలోని కొత్తపేట స్వర్గధామంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# అభివృద్ధిపనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**మెళియాపుట్టి జనవరి 23 మేజర్‌న్యూస్:** గొప్పిలి నుండి టెక్కలిపట్నం రహదారి పనులకు సంబంధించి మంగళవారం నాడు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోనున్న ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమపాళ్ళలో జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పథకం ద్వార మంజూరైన 2.31 కోట్ల నిధులతో పనులు నిర్వహించనున్నట్లు తెలిపారుజగన్మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పరిపాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, దానిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారని పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం గొప్పిలి గ్రామంలోని జగనన్న కాలనీని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటుగా ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, జడ్పిటిసి గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ పల్లి యోగి, తాసిల్దార్ పి.సరోజినీ,ఎంపీడీవో పి.చంద్రకుమారి, అగ్రికల్చర్ ఏవో దాన కర్ణుడు, డి.ఈ ఇ.రవికుమార్, ఏ ఈ ఎన్.ఎల్ నాయుడు, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి, మరియు ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## బాలికల భద్రతకు భరోసా నిద్ధాం:

### జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శాంతకుమారి



**విజయనగరం కలెక్టరేట్ జనవరి 24,మేజర్‌న్యూస్:**జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ బేటీ బచావో, బేటీ పఢావో( బీబీబీపీ) పథకం వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటారు, ఈ నేపథ్యంలో చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ , విజయనగరం జిల్లా ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ సంయుక్తంగా రూపొందించిన పోస్టర్ ను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శాంతకుమారి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల భద్రతకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.బాలికలపై లైంగిక నేరాలు అరికట్టాలి,బఅలా చేస్తే రెండు సంవత్సరముల జైలు శిక్ష రెండు లక్షల రూపాయల జరిమానా మరియు ఈ రెండు విధించబడతాయని తెలియజేశారు. బాలికల విద్యకు ప్రభుత్వం ప్రోత్సహిస్తూ అనేక పథకాలను అమలు చేస్తున్నదని బాలికలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ ఉన్నత విద్యను అభ్యసించాలని పిలుపు నిచ్చారు.బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ఫలితాలు, చట్టం గురుంచి వివరణ, బాలికలను ఉన్నత విద్య చదివించ వలసిన ఆవశ్యకత, లైంగిక నేరాలు బాలికలు ఎలా ఎదుర్కోవాలి అన్న అంశాలను ఒకే పోస్టర్ లో వివరించడాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రోగ్రామ్ డైరెక్టర్ విజయగౌరి, విజయనగరం జిల్లా ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ సహాయ కార్యదర్శి పీరుబండి సత్యవతి, డొమెస్టిక్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి, ల్లా బాలల సంరక్షణ అధికారి ఎ నాగరాజు, సి.డి.పి.ఓ.లు ఎస్తేరు రాణి,లైజనింగ్ ఆఫీసర్ విద్య , మరియు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది వెంకటరావు, సరస్వతి,రూప, రామ్ కోటి తో పాటు బాలబాలికలు పాల్గొన్నారు

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం టౌన్ జనవరి 24,మేజర్‌న్యూస్:**నగరంలోని 3వ డివిజన్ 3వ నెంబర్ సచివాలయ పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఆ డివిజన్ పరిధిలో డిప్యూటీ మేయరు కోలగట్ల శ్రావణి తదితరులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బుక్ లెట్లను అందజేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్ కు 20 లక్షల రూపాయలు గడపగడపకు మన ప్రభుత్వ నిధులను మంజూరు చేయడంతో ఆయా డివిజన్ల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తుంటే స్థానికంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నగర అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. దీని ఫలితంగా నగరం ఎన్నడూ లేనంత అభివృద్ధి సాధించిందని, రహదారులు విస్తరణతో పాటు ప్రధాన జంక్షన్లు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల సంక్షేమం కోరి ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని గుర్తు చేశారు. ఒకటో తేదీ కల్లా వృద్ధులకు పింఛన్లను వాలంటీర్ల ద్వారా అందజేసే బృహత్తర కార్యక్రమం దేశంలో మరెక్కడా లేదన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించినట్లయితే మరింత అభివృద్ధి దిశగా పయనించడంతోపాటు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జులు ఎస్వివి రాజేష్, ముచ్చు శ్రీనివాసరావు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వివిధి డివిజన్ల కార్పొరేటర్లు బండారు ఆనందరావు, మారోజు శ్రీనివాసరావు, డివిజన్ ఇంచార్జ్ వేముల రాంప్రసాద్ డివిజన్ అధ్యక్షులు మెండా రమణ తదితరులు పాల్గొన్నారు

## బోరుబావిమోటర్ మరమ్మతులకు చర్యలు

గరుగుబిల్లి,జనవరి24,మేజర్ న్యూస్:మండల పరిధిలోనిఉల్లి భద్ర గ్రామంలోని రక్షిత మంచి నీటి పథకంకు సంబంధించిన మోటారు మరమ్మతులకు గురవడంతో యుద్ధప్రాతి పదికన మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు.గ్రామంలోని ఆయావీధులకు రక్షిత మంచి నీటిపథకం ద్వారా త్రాగునీటి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన బోరుబావికి సంబంధిం చిన మోటారు మరమ్మత్తులకు గురైంది.దీంతో గ్రామంలో త్రాగు నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు యుద్ధ ప్రాతిపదికన రక్షితమంచినీటి పథకం సంబంధించిన మోటా రును మెరుగు పరిచేందుకు చర్యలుచేపట్టడం జరిగిందని గ్రామపంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప్పల పెదకోటే శ్వరరావు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు

**విజయనగరం బ్యూరో, జనవరి 24,మేజర్‌న్యూస్:** అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే భవనాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపు, విద్యుత్ సదుపాయం, ఫర్నీచర్, సరైన నేమ్ బోర్డులు తదితర ఆరు అంశాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఈ మేరకు జిల్లాలోని పలు మండలాల్లో ఆమె బుధవారం పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను, అక్కడి వసతులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న కులగణన సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ఆరా తీశారు.

రాజాంలో .....

రాజాం మున్సిపాలిటీ పరిధిలోని వస్త్రపురి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 154,155 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. అక్కడి త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, ర్యాంపులు, విద్యుత్, ఫర్నీచర్ ఇతర సదుపాయాలను తనిఖీ చేశారు. అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాలని, పాఠశాలకు సున్నం వేయించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉంచిన ఓటర్ల జాబితాను పరిశీలించారు. రాజాం మండలం బొద్దాం గ్రామం ఎంపిపి స్కూల్‌లోని 182,183 పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ పాఠశాలలోని 184,185 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.

# క్రీడాకారుల గుర్తింపుకే ఆడుదాం ఆంధ్ర



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించేందుకే ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని నిర్వహించిందని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు, వారిలో దాగివున్న ప్రతిభను గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని నరసన్నపేట మండల పరిషత్ అధ్యక్షులు ఆరంగి మురళీధర్ అన్నారు. నరసన్నపేట కళాశాల మైదానంలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించిన ఎంపీపీ, ఇతర నాయకులు. ఈ పోటీలలో సారవకోట, నరసన్నపేట కబడ్డీ జట్లు పోటీ పడగా సారవకోట టీం పై నరసన్నపేట విజయాన్ని పొందింది. నరసన్నపేట టీం కు ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ ప్రతినిధి చింతు రామారావు, మండల యూత్ అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, జెసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు ఎంపిడివో మధుసూదన్ రావు తదితరులు అభినందించారు.

# విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మాకివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వతరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేసిన ట్యాబులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రావాడ మోహనరావు, ఎంపీటీసీ సభ్యులు యాళ్ల అప్పలనాయుడు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు యాళ్ల కృష్ణమ నాయుడు. విద్యార్థులకు ట్యాబ్లు అందించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్తిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు విషయ పరిజ్ఞానాన్ని అందించేందుకు ఈ ట్యాబులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిని విద్యను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యా విప్లవాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేశు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని

## - బాలికల విద్యను ప్రోత్సహించాలి
## - సిడిపిఓ శ్రీనివాసరావు



**పార్వతీపురం టౌన్, జనవరి 24, మేజర్‌న్యూస్:** బాలికలు రానున్న రోజుల్లో మరింత పురోగతి సాధించి అన్ని రంగాల్లో రాణించాలని అందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పునాది అయినటువంటి అంగన్వాడి కేంద్రాల్లో వారిలో అవగాహనతో పాటు ఆత్మ ధైర్యాన్ని నింపాలని స్థానిక ఐసిడిఎస్ సిఓ బి శ్రీనివాసరావు అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రాజెక్ట్ పరిధిలో ర్యాలీతోపాటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇది సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బాలికల విద్య అభివృద్ధి కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలపై అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నాయని అందుకోసం ప్రత్యేక చట్టాలు కూడా రూపొందించాలని వీటిపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాలు గతంలో మాదిరిగానే సక్రమంగా విధులు నిర్వహించాలని ఇప్పటివరకు సమ్మెలో ఉన్న కార్యకర్తలు వారి వారి కేంద్రాల తాళాలను స్వాధీనం చేసుకొని రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఆయా సూపర్వైజర్లు చిత్తశుద్ధిగా ఉండాలని క్షేత్రస్థాయిలో కేంద్రాల పరిశీలన చేయాలన్నారు.

# యు డైస్ ప్లస్ వేగవంతంగా పూర్తి చేయాలి

## డిప్యూటీ డీఈవో పగడాలమ్మ



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయాన్ని డిప్యూటీ డీఈవో పగడాలమ్మ, బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్ఎంటిలు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తో నిర్వహించిన సమావేశంలో యుడైస్ ప్లాస్ ను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మండలంలో గల అన్ని పాఠశాలలు ఆన్లైన్లో సబ్మిట్ చేసే విధంగా ప్రక్రియను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీవో తేజ, ఎండిఎం ఇన్చార్జ్ శరత్, మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలలో వాలీబాల్ విజేత విజయరాంపురం



**తెర్లాం, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలలో నియోజకవర్గ స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీలలో స్థానిక మండలం విజయరాంపురం సచివాలయ టీం విజేతగా నిలిచిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఏర్పాటుచేసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విజయరాంపురం వాలీబాల్ క్రీడాకారులను ఎంపీడీవో రామకృష్ణ అభినందించి ఆశీర్వదించారు. అదేవిధంగా జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతగా నిలిచి తెర్లా మండలానికి పేరు తీసుకురావాలని ఆయన తమ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలనుతు మండల పరిషత్ అధ్యక్షురాలు నర్సుపల్లి ఉమాలక్ష్మి జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు బొబ్బిలి ఏఎంసి చైర్మన్ బొత్స్మ్యి శ్రీ నివాసరావు వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ పి రమాదేవి అధికారుల అ న ధికారులు ఒక ప్రకటనలో తమ అభినందనలు తెలియజేశారు.

# పీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిలకు యుటిఎఫ్ ఆహ్వానం



**నరసన్నపేట, జనవరి 23, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలను యుటిఎఫ్ నాయకత్వం కలిసి ఈనెల 28వ తేదీన రాజమండ్రిలో జరుగునున్న పాత పెన్షన్ సాధనకై సభకు హాజరై కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేయాలని ఆహ్వానించడం జరిగింది. గతంలో ప్రతిపక్ష నాయకుడుగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీకు నమ్మి ఉద్యోగ వర్గాలు గెలిపిస్తే మాట తప్పి మాడమతిప్పి వారం రోజుల్లో రద్దు చేస్తామన్న సిపిఎస్ ను రద్దు చేయకుండా, ఉద్యోగ వర్గాలకు మోసం చేసే విధంగా రివర్స్ పి ఆర్ సి, ఉద్యోగు లకు రావలసిన బకాయిలు చెల్లించకుండా ఆర్థికంగా ఇబ్బందులు గురిచేసి ఉద్యోగ వర్గాలను ప్రక్కన పెట్టిన నేటి ముఖ్యమంత్రి గత పాలకులకు భిన్నముగా వ్యవహరించడం పట్ల ఉద్యోగ లోకం వ్యతిరేకత కనబరుస్తుందని, సిపిఎస్ రద్దుచే సి ఓ పి ఎస్ అమలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ రూపొందించి సిపిఎస్ ఉద్యోగులను ఉద్యోగులను ఆదుకుంటామని వైయస్ షర్మిల హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ జిల్లా ప్రధాన కార్య దర్శి బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా కోశాధికారి బి రవికుమార్, జిల్లా కార్యదర్శిలు పి సూర్య ప్రకాశరావు, జి నారాయణరావు, జి సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చౌదరి రవీంద్ర మహిళా సభ్యురాలు పి రమణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవం



**పాలకొండ, జనవరి 24, మేజర్‌న్యూస్:** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జన చేతన ఆధ్వర్యంలో బుధవారం పాలకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు పెదకాపు వీధి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జన చేతన కార్యదర్శి మరియు ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ రీజనల్ కన్వీనర్ బగాది శశి భూషణ చౌదరి మాట్లాడుతూ 2008 నుండి కేంద్ర మాతా శిశు అభివృద్ధి శాఖ జనవరి 24 ని జాతీయ బాలికా దినోత్సవం గా గుర్తించి దేశ వ్యాప్తంగా బాలికలు, మహిళల పట్ల జరుగుతున్న వివక్షత పట్ల వివిధ రకాల చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాల విద్య, బాలల చట్టాలయిన బాల్య వివాహాలు, బాల కార్మికులు, విద్యా హక్కు, దిశ, బాలల న్యాయ చట్టం, మిషన్ వాత్సల్య మరియు గ్రామ స్థాయి బాలల రక్షణ కమిటీలు (విసిపిసి), చిల్డ్రన్ కేబినెట్ లు,బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయ మండలి, బాలల హక్కుల పై అవగాహన కల్పించడం జరిగింది. ఆనంతరం క్రాఫ్ - ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ రూపొందించిన గోడ పత్రిక (పోస్టర్) ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారం రోజులు పాటు విద్యా సంస్థలు, సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాల అవరణలో గోడ పత్రికలు అతికిస్తూ చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రేణుకా దేవి మరియు సిహెచ్. సోమేశ్వర రావు లు మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న వివక్ష, హింస లు ఎదుర్కోవాలంటే ముందుగా మీలో చైతన్యం, పరిజ్ఞానం రావాలని బాలికలనుద్దేశించి హితవు పలికారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు ఎం.చిరంజీవి, ఎం.లత, పి.కామేశ్వరమ్మ, ప్రభావతి, కృష్ణ కుమారి, టి.సుగుణ కుమారి, బి.శ్రీదేవి, ఎం.భారతరత్నం, ఎం.గుణసుందరి మరియు జన చేతన కోఆర్డినేటర్ ఎం.సరస్వతి, పాఠశాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన



**పాలకొండ, జనవరి 24, మేజర్‌న్యూస్:** రహదారి భద్రత మాసొత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తంగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పట్టణ చివర రహదారులలో, రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తగు జాగ్రత్తలు పాటించి ప్రయాణం సాగించాలని వారికి అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# వేతన దారులందరికీ పని కల్పించాలి



**రేగిడి, జనవరి 24, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేతనదారులందరికీ పని కల్పించాలని ఏపిఓ ఎస్ హరినాథ్ తెలిపారు. బుధవారం మండల కార్యాలయం లో టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పండ్ల తోటల పెంపకం సంబంధించిన రైతులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేసి పరిపాలన ఆమోదం కోసం పంపించాలని అన్నారు. 90రోజుల హౌసింగ్ పేమెంట్ చేయాలని,మేట్లు ప్రతి రోజూ ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈసీ రామినాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మహిళలే జగన్కు స్టార్ క్యాంపెనర్లు

**పూసపాటిరేగ, జనవరి 24, మేజర్‌న్యూస్:** మహిళలు మరింత ఆర్థిక శక్తిగా ఎదగాలంటే మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డినే గెలిపించుకోవాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు.. ఆసరా పథకం కింద మహిళా సంఘాలకు రుణమాఫీ కింద రూ.49.31 కోట్లు నిధులు విడుదల కావడంతో చెక్కుల పంపిణీ కార్యక్రమము పూసపాటిరేగ స్థానిక ఎస్వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కు వివిధ పార్టీలకు చెందిన వారు స్టార్ క్యాంపెనర్లు అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రం స్టార్ క్యాంపైనర్లు రాష్ట్రంలో ఉన్న మహిళలు అని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారం కోసం ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. దేశంలో ఇన్ని సంక్షేమ పథకాలు చేపట్టి ఎటువంటి లంచాలు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వేయడం చరిత్రలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అందించడమే కాకుండా మరింత పెద్ద ఆరోగ్య సమస్యలు తలెత్తితే శస్త్ర చికిత్సల నిమిత్తం రూ. 5 లక్షలు ఉన్నదాన్ని రూ. 25 లక్షల వరకు చెల్లించే విధంగా జగన్ ప్రజల పక్షపాతిగా నిలిచారన్నారు. ఉపాధ్యాయులను కష్టపడి పని చేయించడం వలన కొంత మేర అసంతృప్తి గురయ్యారని అదే అదును చూసుకొని వైసిపి ఓట్లను మళ్లించేందుకు ప్రయత్నించే అవకాశం ఉందని, ఓటర్లే నేరుగా ఫ్యాను గుర్తుపై



ఓటు వేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపుని చ్చారు. అనంతరం మహిళలు జగన్ చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్ బాబు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు అందవరపు సూరిబాబు తో కలిసి ఆసరా రుణ మాఫీ చెక్కులను లబ్ధిదారులకు సభా ముఖంగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు ఎంపీపీ మహంతి కళ్యాణి, జడ్పిటిసి మహంతి శీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిక్కాల అరుణకు మారి, జే సి ఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, నెల్లిమర్ల నగర పంచాయతీ అధ్యక్షులు చిక్కాల సాంబ, రామతీర్థం బోర్డు డైరెక్టర్ త్రినాధరావు, తాసిల్దార్ భాస్కరరావు, ఎంపీడీవో రాధిక, సీతారాం పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష-2 వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

**పాలకొండ, జనవరి 24, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా డిఐఓ, జగనన్న ఆరోగ్య సురక్ష-2(అర్బన్) ప్రత్యేక అధికారి యం. నారాయణరావు ప్రజలను కోరారు. బుధవారం పట్టణంలోని(అర్బన్) ఇందిరానగర్ కాలనీ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలకు వారి ఇంటి ముంగిటిలోనే పరిష్కారాన్ని, వైద్య సేవల్ని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రోగులకు అవసరమైన సందర్భాలలో నెట్వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తారనీ, ఈ బాధ్యతను పూర్తిగా ఫ్యామిలీ డాక్టర్, సీహెచ్వోలు, ఎఎన్ఎంలు చూస్తారని వివరించారు. ఇందిరానగర్ కాలనీ సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరంలో 484-ఓపిలు , 280-స్పెషలిస్టు ఓపి, 204-జనరల్ ఓపి, 5-రిఫరల్ కేసులు వచ్చాయన్నారు. లేబ్, మందులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన సందర్శించి



పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం నుండి సూపర్ వైజర్ జయ గౌడ్, పట్టణ వెట్కద్యాధికారి కొక్కిరపాటి తేజ్ రతన్ రాజ్, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ పథకం రద్దు చేసి బీసీలకు అన్యాయం

## - డ్వాక్రా మాఫీ జగన్నాటకమే
## - ఆసరా పేరుతో ఆటల గారడి
## - మద్యపానం నిషేధం అని చెప్పి మద్యాంధ్రప్రదేశ్ చేసిన ఘనత జగన్ దే

**చీపురుపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** వెనుకబడిన బడుగు బలహీన వర్గాల వారికి ఆర్థిక పరిపుష్టి కల్పించడమే లక్ష్యంగా పని చేస్తామని చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కిమిడి నాగార్జున అన్నారు. జయహో బీసీ కార్యక్రమం బుధవారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసీపీ నాయకులు వెనుక బడిన వర్గాల వారిని తీవ్ర మోసం చేశారని ఆరోపించారు. లచంద్రబాబు టీడీపీ హయాంలో ఆదరణ పథకం ద్వారా రజకులకు, నాయి బ్రాహ్మణలకు, విశ్వ బ్రాహ్మణలకు, యాదవులకు, చేనేత కార్మికులకు ఆర్థికాభివృద్ధి కి పని ముట్లు అందించడం ద్వారా ఆదుకున్నారని తెలిపారు. ఆసరా పేరుతో జగన్ రెడ్డి అక్క చెల్లమ్మలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. డ్వాక్రా రుణమాఫీ జగన్నాటకమే అన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి పదవిలోకి వచ్చాక మద్యాంధ్రప్రదేశ్ గా మార్చారని ధ్వజమెత్తారు. అంగన్వాడీలు తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే వారిని భయభ్రాంతులకు



గురి చేసి దాడులు చేశారన్నారు. సమావేశంలో టీడీపీ నేతలు వెన్నె సన్యాసి నాయుడు, రౌతు కామునాయుడు, దన్నాన రామ చంద్రుడు, పైల బలరాం, మహంతి అప్పలనాయుడు, శనపతి శ్రీనివాస రావు, సప్ప సూరప్పడు, అరతి సాహు, దన్నాన సూరప నాయుడు, రౌతు నారాయణ రావు, గవిడి నాగరాజు, ముల్లు రమణ, మీసాల నవీన్, మండల అప్పలనాయుడు, పనస మణికంఠ, అమ్మారావు, పట్నాన ఈశ్వరరావు, కోట్ల కృష్ణ, మీసాల కాశీ, వెంప డాపు లక్ష్మి నాయుడు, గంట్యాడ సత్యనారాయణ, మీసాల శ్రీధర నాయుడు, వలిరెడ్డి సంతోష్, బాణాన రాము, మామిడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సంతాన వేణుగోపాల స్వామి ఆలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ కమిషనర్

## ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలంటూ కమిటీతోపాటు అర్చకులు విన్నపం

**పూసపాటిరేగ, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని కోనాడలో వేంచేసి ఉన్న పురాతన సంతాన వేణుగోపాల స్వామి, శివ కేశవుల ఆలయాలను దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ అన్నపూర్ణ, కార్యనిర్వహణ అధికారి అన్నపూర్ణ తో కలిసి బుధవారం పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న ఆలయం పరిసరాలను పరిశీలించారు. ఆలయ విశిష్టతను ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వాడ్రేపు నాగరాజ్ శర్మ వివరించారు. ఆలయాలు శిథిలావస్థకు చేరి పెచ్చులు కూడా ఊడిపోతుండడంతో భక్తులు ఆలయానికి వచ్చి అర్చనలను చేసుకునేందుకు భయపడుతున్నారని, సర్వ శ్రేయోనిధి కింద సిజిఎఫ్ నీది రూ. 30 లక్షల వరకు ఉన్నాయి అని హస్బెండ్ కమిషనర్ కు దేవస్థానం ఆలే కమిటీ వివరించింది. పురాతన విశిష్టత కలిగిన సంతాన వేణుగోపాల స్వామి ఆలయంతో పాటు శివకేశ్వర ఆలయం, రామలింగేశ్వర స్వామి ఆలయాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు



తీసుకోవాలంటూ ఈ సందర్భంగా దేవస్థానం సహాయ కమిషనర్ అన్నపూర్ణకు ఆలయ కమిటీతో పాటు ప్రధాన అర్చకులు నాగరాజ్ శర్మ విన్నవించారు. అంతకుముందు దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ అన్నపూర్ణ, ఈవో జగదీశ్వర్లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# ఆసరా కాదు మహిళలకు టోకరా..

## మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20 వేలు లబ్ధిపొందారు. జగన్ పాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ధి రూ. 15 వేలకు తగ్గిపోయింది. ఈ రకంగా 50 లక్షలమంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి టోకరా వేశారు. నేడు రాష్ట్రంలో కోటీ 14 లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షలకే కుదించారు. ఈ రకంగా 35 లక్షలమందికి మొండిచేయి చూపారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి రూ.2 లక్షల విలువ గల నాశిరకం మద్యం అమ్మారు. భార్యాబిడ్డలు తినాల్సిన కష్టార్జితాన్ని మద్యం ద్వారా జగన్ రెడ్డి దోచుకుతింటున్నాడు. నాశిరకం మద్యంతో 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. అందులో 30 వేల మంది అకాలమృత్యువాత పడ్డారు. నాశిరకం మద్యం ద్వారా మహిళల మాంగల్యాలు మంటగలుపుతున్నాడు కొని తినే ప్రతి వస్తువుపై ధరలు పెంచి ఒక్కో కుటుంబంపై 57 నెలల పాలనలో రూ.3 లక్షల భారం మోపారు. జగన్ ఇచ్చేది గోరంత దోచేది కొండంత. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీ రూ.5 లక్షలకు వర్తింపజేస్తే,దాన్ని జగన్ రెడ్డి రూ.3 లక్షలకు కోత కోసి మోసం చేశాడు. ఆ రూ.3 లక్షలకు కూడా సున్నా వడ్డీ కేంద్రమే భరిస్తోంది, ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా వసూలు చేశాడు. ఎ సెంటు పట్టాలో ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పులపాలు చేశారు. టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వలేదు. చంద్రన్న అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి ఏడాది నుంచే 3 వేల ఇళ్లు ఇచ్చి ఉండేవారు. వాయిదాల వల్ల ఒక్కో అవ్వాతాత రూ. 30 వేలు నష్టపోయారు. పెళ్లి కానుకల రద్దు వల్ల కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారు. అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ.6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ.1000 మాత్రమే ఒక్క 2022లోనే మహిళలపై 25,503 నేరాలు జరిగాయి. 601 అత్యాచారాలు, 180



అత్యాచార యత్నం ఘటనలు వెలుగుచూశాయి. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4% కాగా, ఏపీలో మాత్రం 96.2% నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది. వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు మిస్సయ్యారు. 2019తో పోలిస్తే 2021 మహిళల అదృశ్యం ఘటనలు 43.45 %, చిన్నారుల అదృశ్యం ఘటనలు 53.61% పెరిగాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 57 నెలల్లో మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతున్నాయి. దిశా చట్టం ప్రచారార్భాటానికే పరిమితమైంది. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ కూడా కారణాలుగా ఉన్నాయి జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న 12.6% బాలికలు గర్భం దాల్చుతున్నారు. ఈ దారుణాల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉంది. ఇండియా టుడే సర్వే ప్రకారం ఏపీలో 1,33,447మంది వ్యభిచారకూపంలో చిక్కుకున్నారు. ఈ అమానుషాల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమకోతల వల్లే ఈ స్థితి వచ్చింది. అయినా మహిళలను బాగు చేశాను, మహిళలను ఉ ద్ధరించాను అని జగన్మోహన్ రెడ్డి చెప్పుకోవడం మోసకారితనమే.అని రమణమూర్తి అన్నారు.

# బీసీలు అంటే జగన్ కు చిన్న చూపు

**- జగన్ పాలనలో రెడ్ల కే పెద్ద పీట**
**- ప్రభుత్వ హయాంలోనే బీసీలకు న్యాయం**
**- బాబు షూరిటీ జాబ్ గ్యారెంటీ కార్యక్రమం వెనుకబాటుపై ఇంచార్జ్ బంగార్రాజు ఆగ్రహం**



**పూసపాటిరేగ, జనవరి 24, మేజర్‌న్యూస్:** జగన్ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని నెల్లిమర్ల తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు ఘాటుగా విమర్శించారు. మండలంలోని చల్లవాని తోట గ్రామంలోని తెదేపా నేత, మాజీ మంత్రి పతివాడ నారాయణ సోమ నాయుడు స్వగృహంలో జయహో బీసీ మండల స్థాయి విస్తృత సమావేశం బుధవారం జరిగింది. భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు హాజరైన సమావేశమును ఉద్దేశించి బంగారు రాజు మాట్లాడుతూ జగన్ పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, ముఖ్యమైన పదవులన్నీ జగన్ రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారంటూ తప్పు పట్టారు. రాష్ట్రంలో 9 యూనివర్సిటీలో ఉండగా ఎనిమిది వైస్ ఛాన్సర్ పదవులు రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చి ఒక్క వైస్ ఛాన్సర్ పదవి వేరే సామాజిక వర్గానికి ఇవ్వడం పక్షపాతానికి నిదర్శనం అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించే అధికారంలోకి వచ్చాక కింజరాపు ఎర్రమనాయుడు, కళా వెంకట్రావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, పతివాడ నారాయణస్వామి నాయుడు వంటి వారికి మంత్రి పదవులు ఇచ్చి బీసీల గౌరవాన్ని నిలబెట్టిన విషయాన్ని బంగార్రా జు గుర్తు చేశారు. తెదేపా ప్రభుత్వ హయాంలో బీసీలకు కులవృత్తులకు సంబంధించిన పథకాలు, స్వయం ఉపాధి కి సంబంధించిన రుణాలు అందించగా, జగన్ ప్రభుత్వ పాలనలో బీసీలకు పథకాల అందకుండా నిర్వీర్యం చేశారంటూ మండిప డ్డారు. జయహో బీసీ సభలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం వెనుకబాటులో ఉందని ఇందుకు ప్రత్యేక కమిటీని వేయిస్తున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు మహంతి గౌరీ శంకర్రావు సభలో మాట్లాడుతున్న సమయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బంగార్రాజు కల్పించుకొని కార్యక్రమం వెనుకబాటుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూసపాటిరేగ మండలం చైతన్యవంతమైన మండలం అయినప్పటికీ కార్యక్రమం వెనుకబాటులో ఎందుకు విఫలమయ్యారంటూ మండిపడ్డారు. ఆయా గ్రామాల్లో ఉన్న నాయకులు ఈ ప్రోగ్రాం ని బాధ్యతగా ముందుకు తీసుకు వెళ్ళ వలసిందేనని కరాకండిగా చెప్పారు. రానున్న రోజుల్లో సర్పంచులు ఎంపీటీసీ పదవులు కావాలనుకునేవారు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అందించబోయే పథకాలను వివరించి బాండ్లను అందజేయాల్సిందేనన్నారు. ఓ పక్క చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం పై విస్తృత ప్రచారం చేస్తుండగా, క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని వెనుకబాటు గురి చేయడం సరికాదన్నారు. అనంతరం సీనియర్ ప్రజాప్రతినిధులుగా పనిచేసిన మైలపల్లి తాత, పిల్ల అప్పలనాయుడు లకు తెదేపా నేత నారాయణస్వామి నాయుడు, ఇంచార్జ్ బంగారు రాజు, రాష్ట్ర కార్యదర్శి తమిళనాడు లతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు శంకర్రావు, రాష్ట్ర కార్యదర్శి తమ్మి నాయుడు, మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు నరసింగరావు, నాయకుల సన్యాసినాయుడు, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వ స్వామి నాయుడు, సింహాచలం, భూలోక తదితరులు పాల్గొన్నారు.

# ఎంఇఓ ఆకస్మిక తనిఖీ



**రేగిడి, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలో గల మజ్జి రాముని పేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి 1 ఎం వి ప్రసాద్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం సమయంలో పిల్లలకు జగనన్న గోరుముద్దలో భాగంగా మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తున్న తీరును పరిశీలించి పిల్లలకు రుచికరమైన భోజనాన్ని అందించాలని వంట నిర్వాహకులకు సూచించారు ప్రతి పిల్లవానికి భోజన సమయం ముందు తప్పనిసరిగా చేతులు కడుగుకొనేటట్టు చూడాలని ప్రధానోపాధ్యాయులు భువనేశ్వర్ కు సూచించారు అనంతరం పిల్లల అభ్యసన సామర్థ్యం ఉపాధ్యాయుల హాజరు తదితరు అంశాలను కూడా పరిశీలించి సంతృప్తి చెందారు ఆయనతోపాటు సిఆర్ఎంటి కెంబూరు వెంకటరమణ ఎంఐఎస్ కోఆర్డినేటర్ కెంబూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు స్వస్తి పలికితేనే మానసిక మానసిక ఆరోగ్యం




**పూసపాటిరేగ, జనవరి 24, మేజర్‌న్యూస్:** యువత వత్తుపదార్థాల భారీ నుంచి దూరమైతేనే మానసిక ఆరోగ్యం కలుగుతుందని జిల్లా మానసిక వైద్య అధికారిని మౌనిక తేజస్విని అన్నారు. మానసిక ఆరోగ్యం పై అవగాహన ర్యాలీ కార్యక్రమం పూసపాటిరేగ పీహెచ్సీ పరిధిలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మౌనిక తేజస్విని మాట్లాడుతూ యువత వత్తు పదార్థాలకు దూరమైతేనే మానసిక ఆరోగ్య సమస్యల నుండి విముక్తి పొందుతారని, అటువంటి సమస్యలు ఉన్నవారు పీహెచ్సీలకు వచ్చి ఆరోగ్యాన్ని నయం చేసుకోవచ్చు అన్నారు. మానసిక ఆరోగ్య సమస్యల పై ఏమైనా సందేహాలు ఉంటే14416 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదిస్తే పూర్తిస్థాయిలో పరిష్కారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని ప్రమీల దేవి, సిబ్బంది రాజు, ఎస్వీ రమణ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటంతోనే ఫలితం



**పార్వతిపురం రూరల్, జనవరి 24, మేజర్‌న్యూస్:** తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వెనక్కి తగ్గకుండా ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగకుండా ఐక్య పోరాటం చేయడం మూలంగానే ఫలితం సాధించమని అంగన్వాడీ కార్యకర్తల సంఘ నాయకులు ఇందిర అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట విజయోత్సవ నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆమె పోరాటం చేసిన ప్రతి కార్యకర్తకు వారికి మద్దతు తెలిపిన అఖిలపక్షంతో పాటు ప్రతిపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రభుత్వానికి రుణపడి ఉంటారని తమ ప్రధాన డిమాండ్లన్నీ జగన్ సర్కారు పరిష్కరించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మన్మధరావు తెలిపారు అలాగే 42 రోజులు పాటు కఠోర దీక్ష చేసి హక్కులు సాధించుకున్న ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు వారి యొక్క ఆత్మ ధైర్యాన్ని కొనియాడుతూ అఖిలపక్ష నాయకులు అభినందనలు తెలిపారు.

# అర్హులందరికీ పక్కా ఇల్లు మంజూరు కావాలి

**: జెసి గోవిందరావు**



**పార్వతిపురం రూరల్, జనవరి 24, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ ఫలాల్లో భాగమైన ప్రతి ఒక్క అర్హులకు పక్కా ఇల్లు మంజూరు కావాలని ఇందుకు సంబంధించి నవరత్నాల్లో భాగంగా ప్రతి పేదవాడికి ఇంటి స్థలం మంజూరుకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ గోవిందరావు అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఇందుకు సంబంధించి పనుల యొక్క పురోగతిని బుధవారం అయినా పరిశీలించారు. డివిజన్ పరిధిలో మంజూరైన ఇల్లు అందుకు సంబంధించి అర్హులకు కేటాయించిన ఇంటి స్థలాలు వాటి యొక్క స్థితిగతులు ప్రభుత్వ పరంగా జగన్ లేఔట్ లో మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశంపై ఆరా తీశారు. వీటితోపాటు ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి అవసరమైన ఇంటి స్థలం ఉందా లేదా అన్న దానిపై సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు ఆర్డీవో హేమలత తాసిల్దార్ శివం నాయుడు ఉన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

**తెర్లాం, జనవరి 24, మేజర్‌న్యూస్:** తెర్లాం మండలంలో గల చీకటిపేట గ్రామానికి చెందిన వైఎస్సార్ పార్టీ నుంచి 26 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బేబీ నాయన సమక్షంలో చీకటి తిరుపతి నాయుడు చీకటి భాస్కరరావు మరి కొంతమంది దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో చీకటి తిరుపతి నాయుడు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ పరిపాలన అన్ని విధాలుగా మాకు నష్టం జరిగిందని జగన్ మోహన్ రెడ్డి పాలన మాకు సమ్మతం కానందున తెలుగుదేశం పార్టీలోకి చేరా మని ఆయన ప్రకటించారు .ఈ సందర్భంగా కార్యకర్తల నిర్దేశించి బేబీ నాయన మాట్లాడుతూ భవిష్యత్తులో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు తధ్యమని మీ కష్టాలు తీరే శుభ సమయం ఆసన్నం కానుంది అని ఆయన తన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకట నాయుడు



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగాల కార్యదర్శి నర్సుపల్లి వెంకటేశ్వరరావు తెలుగు యువత ముఖ్య కార్యనిర్వహక కార్యదర్శి అమరపు సురేష్ మర్రపు యుగంధర్ మర్రాపు శంకర్రావు కుచ్చెర్లపాటి జగ్గరాజు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశం అభ్యర్థి ఎంపికకు ఐవిఆర్ యస్ ద్వారా అధిష్టానం అభిప్రాయ సేకరణ





**కొత్తూరు, జనవరి 24, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం దేశం అభ్యర్థి ఎంపికకు పార్టీ అధిష్టానం చర్యలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా రెండు రోజుల నుంచి ఐ వి ఆర్ యస్ పద్ధతి ద్వారా ప్రజల నుంచి అభిప్రాయం సేకరిస్తుంది. సోమ మంగళవారాలు కలమట వెంకటరమణ అభ్యర్థిత్వం పైన, బుధవారం మామిడి గోవిందరావు అభ్యర్థిత్వం పైన ఐవి ఆర్ యస్ ద్వారా ప్రజలనుంచి అభిప్రాయం సేకరించారు. ఈ ఇద్దరువ్యక్తులపై మంచి అభిప్రాయం లేకపోతే నోటా నొక్కండని పార్టీ ఐ వి ఆర్ యస్ ద్వారా ప్రజల నుండిఅభిప్రాయం పార్టీ అధిష్టానం సేకరించింది.పాతపట్నం నియోజకవర్గం దేశంపార్టీ టిక్కెట్ కోసం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, సామాజిక వేత్త దేశం సీనియర్ నేత మామిడి గోవిందరావు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వీరి యత్నాలు పార్టీ రెండుగా చెలిపోయింది. ఈ సమయం లో పార్టీ అధిష్టానం నిర్వహిస్తున్న ఐ వి ఆర్ యస్ ద్వారా అభిప్రాయ సేకరణ ప్రాధాన్యత సంతరించుకొంది.

# పర్యాటక పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలక్టర్ నిశాంత్ కుమార్**

**సీతంపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** సీతంపేట, ఐటిడిఎ ఆధ్వర్యంలో చేపడుతున్న పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేసి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సీతంపేట ఏజెన్సీలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు పర్యాటక ప్రాంతాల్లో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. సీతంపేటలోని పిఎమ్మార్సీ భవనంలో జరుగుతున్న గిరిజన మ్యూజియం పనులను పరిశీలించారు. మ్యూజియంలో ప్రధాన భాగమైన ఆభరణాల ప్రదర్శన, గిరిజన సంస్కృతిని తెలియజేసే కొన్ని భాగాలను తొలుత పూర్తి చేసి పర్యాటకుల సందర్శనకు వీలుగా అందుబాటులో ఉంచాలని అన్నారు. మ్యూజియంలో చేపడుతున్న రెస్టారెంట్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆదలి వ్యూ పాయింట్ పనులను పరిశీలించారు. పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ మరింత వేగవంతం చేయాలని అన్నారు. వ్యూ పాయింట్ వద్ద చేపడుతున్న టాయిలెట్స్, రెస్టారెంట్ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపించకూడదని సూచించారు. ఆదలి గ్రామం నుంచి వ్యూ పాయింట్ వరకు ఉపాధిహామీ పథకం ద్వారా రోడ్డు సదుపాయం కల్పిస్తామని అన్నారు. అదే విధంగా గిరి గ్రామ్ కార్యక్రమం కింద ఒక గిరిజన గ్రామాన్ని ఎంపిక చేసి అభివృద్ధి చేసి ఆ గ్రామాన్ని



పర్యాటకులు సందర్శించేలా తయారు చేస్తామన్నారు. ట్రెక్కింగ్ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలిస్తామని అన్నారు. అంతకుముందు ఐటిడిఎ కార్యాలయంలో సీతంపేట, ఐటిడిఎ ఆధ్వర్యంలో చేపడుతున్న పర్యాటక ప్రాజెక్టుల గురించి ఐటిడిఎ పీవో కల్పనకుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు, టూరిజం జాయింట్ మేనేజర్ హారేరాం, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, ఈఈ సింహాచలం, డీఈ క్రిష్ణ కుమార్, ఏఈ నాగభూషన్ పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

**పీవో కల్పనకుమారి**



**సీతంపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐటిడిఏ పీవో కల్పనకుమారి అన్నారు. బుధవారం బాలికా దినోత్సవం సంధర్భంగా నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో పీవో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పీవో మాట్లాడుతూ బాలికలు బాగా చదివి, అన్ని రంగాల్లో ఉన్నతంగా ఉండాలని అన్నారు. భేటీ బచావో భేటీ పడావో పై అవగాహన కల్పించారు. బాలికలు శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండాలని అన్నారు. పురుషులతో సమానంగా పోటీ పడాలని బాలికలకు సూచించారు. ఈ సంధర్భంగా సీతంపేట సామాజిక భవనం నుంచి అడ్వాంచర్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నాదొర, డిప్యుటీ డీఈవో లిల్లీరాణి, ఏ టి డబ్ల్యూ ఓ మంగవేణి, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ, సీఎంవో చిరంజీవులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులుగా బోరున విలపిస్తున్న ఎ.ఇ.ఓ

**సత్యన్నారాయణ సతీమణి పిల్లలు కుటుంబం**



**వంగర, జనవరి 24, మేజర్ న్యూస్:** వంగర మండలంలోని ఎం.సీతారాంపురం గ్రామానికి చెందిన గొర్రెల .సత్యన్నా రాయణ రాజాం లో బొబ్బిలి జంక్షన్లో మంగ ళవారం నాడు సాయంకాలం జరిగిన బస్ యాక్సిడెంట్ లో మరణించిన విషయం విదితమే.ఆయన మరణ వార్త విన్న నుండియు ఆయన సతీమణి ఇందిర, పిల్లలు కంటకన్నీరు ఇప్పటవరకూ ఆరలేదు. మంగళవారం సత్యన్నారా యణ మర ణించిన క్షణం నుండియువు బుధవారం నాడు అంతయు కంటకన్నీరు ఆరలేదు. బోరున ఒకేటే ఏడ్పుతో ఇందిర, పిల్లలు ఆయన తల్లి,తండ్రి ,సోదరుడు కుటుంబ సభ్యులు యావన్మంది గగ్గోలు పెడుతున్నారు. అంతేకాకుండా, సత్యన్నా రాయణ, ఇందిర దంపతులకు కలిగిన ఇరువురు ఆడపిల్లలు విషయం తెలిసిన కొన్నిగం టలు సృహకోల్పోయారు. అతిచిన్న వయస్సులో మరణించి నందున బార్య ఇందిర వయస్సు 25 ఏళ్ల కాగా అంత పిన్న వయస్సులో భర్త మరణం ను ఆమె జీర్నించుకో లేక పోతున్నారు.ఒక వైపు చిన్న పిల్లలు,మరో వైపు,అతిచిన్న వయస్సులో తమకున్నపెద్ద దిక్కు కోల్పోవటం ను తల్చు కొంటూ బోరున విపిస్తోంది.భర్త లేమితో తన బతుకు అయోమ య మంటూ కన్నీరుమున్నీ రౌతుంది.ప్రస్తు తం మరణించిన సత్యన్నారాయణ అగ్రికల్చరల్ డిపార్ట్ మెంట్ లో రాజాం మార్కెట్ యార్డులో ఎఇఓ గా పనిచేస్తుండగా,ఆయన భార్య ఇందిర వంగర మండలంలో మద్దివలస పంచాయతీ సెక్రటరీ గా పనిచేస్తున్నారు. వీరి స్వగ్రామం ఎం.సీతారాంపురం గ్రామం.సామాన్య కుటుంబంలో జన్మంచారు. కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించి,చిన్న వయస్సులో మరణించటం పట్ల కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు, సన్నిహితులు తదితరులు జీర్ణించుకోలేక పోతున్నారు. మంచి ని పంచి తన వంతు సహాయం చేసి అందరు తో కలిసి మెలిసి ఉండటమే తనకు ఇష్టం, తను ఆకాల మరణం కి శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సత్యనారాయణ ఆత్మ శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, విధి రాత కి ఎవ్వరం అతీతం కాలేము, కలలో కూడా ఊహించని ఈ సంఘటన కలలో కూడా ఊహించని ఈ సంఘటన తెలిసేక, మనిషి జీవి తం నీటి బుడగే అని మరొక సారి అర్థమవుతుంది, అతని మంచితనము ఆ కుటుంబానికి శ్రీరామరక్ష కాగలదని భగవంతుణ్ణి ఎం.శీతారాంపురం గ్రామస్థులు, తోటి ఉద్యోగులు యావన్మందీ కోరుతుండటం విశేషం అని చెప్పాలి.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**
**- కులగణన సర్వే ప్రక్రియ పరిశీలన**
**- ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ఆరా**

**చీపురుపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే భవనాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపు, విద్యుత్ సదుపాయం, ఫర్నీచర్, సరైన నేమ్ బోర్డులు తదితర ఆరు అంశాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఈ మేరకు చీపురుపల్లి పట్టణంలో ఆమె బుధవారం పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను, అక్కడి వసతులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న కులగణన సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ఆరా తీశారు. స్థానిక శివరాం రోడ్డులోని నాల్గవ సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న కులగణన, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని పరిశీలించారు. సర్వేలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరి వివరాలను నమోదు చేసి వీలైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. విజయరాంపురం ఎంపిపి పాఠశాలలోని 159 పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ



చేశారు. వసతులను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్‌డిఓ బి.శాంతకుమారి, కులగణన జిల్లా నోడల్ ఆఫీసర్ కె.సందీప్ కుమార్, తాశిల్దార్ ఎం సురేష్, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ జి.గిరిబాల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఘటాలకు పూజలు

**- ఆనవాయతీ ప్రకారం అత్యంత వైభవంగా అమ్మవారు అంపకోత్సవం - శరణు శరణు పోలమాంబ అంటూ ఊరేగింపులో పరుగులు**



**మక్కువ, జనవరి 24, మేజర్‌న్యూస్:** గజపతుల ఆడపడుచు, గిరిజనుల ఆరాధ్య దేవతైన శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి అంపకోత్సవం బుధవారం ప్రత్యేక పూజలు నడుమ వైభవంగా నిర్వహించారు. మంగళవారం సిరిమాను సంబరం అనంతరం అమ్మవారి ఘటాలను గ్రామ పురవీధుల్లో తిప్పుతూ చదురుగుడిలో ఉంచుతారు. అంపకోత్సవం రోజున అమ్మవారి ఘటాలను ఊరేగింపుగా శంబర గ్రామ ప్రధాన వీధైన నడిమివీదిలోగల గద్దె వద్దకు తోడ్కొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులందరూ అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం గద్దె వద్ద ఉయ్యాల కంబాలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సాధారణంగా ఆ ఘటాలను మహిళలు మోసుకొని ఊరేగింపు నిర్వహిస్తుంటారు. అయితే శంబర పోలమాంబ అమ్మవారి అంపకోత్సవంలో పురుషులు ఆ ఘటాలను మోసుకొని ఊరేగిస్తారు. మేళతాళాలతో బాజాభజన్త్రీల నడుమ, ఆనందోత్సవాలతో నడిమివీది నుంచి గోముఖీ నదీ వంతెన మీదుగా ఊరేగింపును నిర్వహిస్తూ, ఆ సమయంలో అమ్మవారు నడిచేందుకు ముందుగా చీరలను పరుస్తారు. ఆ చీరలపై చంటి పిల్లలును పండబెట్టగా అమ్మవారి ఘటాలను మోస్తున్న వారు, ఆ చంటిపిల్లలు మీదుగా దాతుకుంటూ వెళ్తారు. ఆ విధంగా చేయడంవలన చంటిపిల్లలకు చీడ పీడలనుంచి విముక్తి కలుగుతుందని ఆరోగ్యంగా ఉంటారని గట్టి నమ్మకం. ఈ విధంగా గోముఖీ నది వంతెన మీదుగా ఘటాలతో ఊరేగింపుగా వచ్చిన తరువాత అక్కడ నుండి ఘటాలను మోస్తున్నవారు పరుగు పరుగునా వనంగుడికి చేరుకుంటారు. వారి వెంట భక్తులు, గ్రామస్తులు, చిన్నా పెద్దా అంతా కలసి పరుగు పరుగునా చేరుకుంటారు. అమ్మవారు ఘటాలతో వనంగుడి చుట్టూ మూడు ప్రదీక్షణలు చేసిన అనంతరం ఆ ఘటాలను వనంగుడిలో నున్న అమ్మవారి పాదాల చెంతన ఉంచుతారు. ఆ తరువాత గిరడవారి కుటుంబీకులు, కుప్పిలి, మునసబు వారి కుటుంబీకులు, గ్రామస్తులు, కలసి కోళు మేకలతో మొక్కులను చెల్లించుకుంటారు. తదుపరి జన్ని పేకాపు భాస్కరరావు (జగది) ఆ వనంగుడి చుట్టూ మూడు దఫాలుగా ప్రదీక్షణ చేసి కట్టు కడతారు. ఇక అప్పటినుండి భక్తులు వనంగుడిలోని అమ్మవారిని దర్శించుకోవడం తో అంపకోత్సవం ముగిస్తుంది.

# సాలూరు ఆర్టీసీ కార్మికుల ర్యాలీ

**సాలూరు, జనవరి 24, మేజర్‌న్యూస్:** సాలూరు ఆర్టీసీ కార్మికుల డ్రైవర్స్ డే సందర్భంగా సాలూరు పట్టణంలో బుధవారం ఉదయం రాలి నిర్వహించారు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి మెయిన్ రోడ్డు మీదగా రాలి తాసిల్దార్ కార్యాలయం వరకు రాలి నిర్వహించారు అనంతరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్ఎం యు యూనియన్ అధ్యక్షులు తిరుపతి నాయుడు ఎమ్మెస్ నారాయణ మాట్లాడుతూ డ్రైవర్స్ డే సందర్భంగా పట్టణంలో రాలి నిర్వహించామని ప్రతి ఆర్టీసీ కార్మికుడు నిదానమే ప్రధానంగా విధుల్లో ఉండాలని ప్రయాణికులను సురక్షితముగా గమ్యస్థానానికి చేర్చాలని కార్మికులను కోరారు కార్మికులు విధుల్లో చేరేటప్పుడు నియమ నిబంధనలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హితోపలికారు కార్మికులు అంతమందికి డిపో మేనేజర్ భాస్కర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు మేనేజర్ కార్మికులతో పాటు ర్యాలీలో పాల్గొన్నారు.

